చిత్తూరు జిల్లా పోలీసులకు ఏబిసిడి అవార్డు

2లో

విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

గురువారం 19, డిసెంబరు 2024 8 పేజీలు

అర్హులకు కొత్త రుణాలు మంజూరు చేయండి

జిల్లా స్థాయి బ్యాంకర్స్ కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్

విశాలాంధ్ర-తిరుపతి కలెక్టరేట్: బ్యాంకర్లు వ్యవసాయం, విద్య, ఎం.ఎస్.ఎం.ఈ వంటి ప్రాధాన్యత రంగాలకు లక్ష్యం మేరకు రుణాలు విరివిగా మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ డా ఎస్. వెంకటేశ్వర్ బ్యాంక్ అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం స్థానిక జిల్లా కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు జిల్లా స్థాయి బ్యాంకర్స్ కమిటీ సమావేశం చైర్మన్ హెూదాలో జిల్లా కలెక్టర్, ఎల్డీఎం విశ్వనాథ రెడ్డి, ఆర్బిఐ ఎల్డిఓ పూర్ణిమ, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజినల్ మేనేజర్ జి. రాంప్రసాద్, వివిధ బ్యాంకు అధికారులుతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 2024-25 ఆర్థిక సంవత్సరంలో 2వ త్రైమాసానికి సంబంధించి వ్యవసాయం, విద్య, ఎంఎస్ఎంఈ, ఫుడ్ ప్రాసెసింగ్ వంటి రంగాలకు అధిక ప్రాధాన్యతనిస్తూ బ్యాంకర్లందరూ రుణాలను మంజూరు చేయడంతో పాటు నిర్దేశించబడిన లక్ష్యాలను అందిపుచ్చుకోవాలని సూచించారు. కౌలు రైతు కార్డుదారులకు క్రాప్ లోన్‌కి

2లో

వణికిస్తున్న చలి - తగ్గుతున్న ఉష్ణోగ్రతలు

- ఉదయం పూట బయటికి రావాలంటేనే జంకుతున్న జనం - బోసిపోతున్న వీధులు

విశాలాంధ్ర-తిరుపతి కార్పొరేషన్: గత వారం నుంచి జిల్లా వ్యాప్తంగా చలి మరింతగా పెరిగింది. ఉదయం 9 గంటలు దాటినా మంచుతెరలు వీడకపోవడంతో జనం బయటికి వచ్చేందుకు జంకుతున్నారు. సాయంత్రం 6 గంటల నుంచి మర్నాడు ఉదయం 9గంటల వరకు జనం చలికి గజగజా వణికిపోతున్నారు. పగటిపూట భానుడు కనిపించినా కూడా వేడి సెగ కాస్తకూడా కనిపించడం లేదు. రాత్రిపూట ఉష్ణోగ్రతలు 20డిగ్రీల వరకు పడిపోయాయి. పల్లెలు, పట్టణాలు అనే తేడా లేకుండా చలి ధాటికి వీధులన్నీ బోసిపోతున్నాయి. చాలా మంది దూరప్రయాణాలకు వెళ్ళాలంటే వెనుకంజ వేస్తున్నారు. ఫుట్ పార్ట్ పై నిద్రించే యాచకులు చలి తీవ్రతకు తట్టుకో లేక సురక్షిత ప్రాంతాల్లో తలదాచుకుంటున్నారు. దీంతో ప్రధాన రోడ్లన్నీ రాత్రి 8 గంటలు దాటితేనే నిర్మానుష్యంగా కనిపిస్తున్నాయి. జిల్లాలోని ప్రధాన జాతీయ రహదారులు ఉన్నాయి. అందులో ప్రధానమైనది నాయుడుపేట- పూతలపట్టు జాతీయ రహాదారి, తిరుపతి- పీలేరు జాతీయ రహదారి, తిరుపతి- చెన్నై, తిరుపతి- హైదరాబాద్ రహదారులు అత్యధిక రద్దీగా ఉండేవి. ఉదయం 8 గంటల వరకు మంచుతెరల కారణంగా వాహనాల రాకపోకలకు అంతరాయం కలుగుతోంది. వీటితో పాటు జిల్లాలోని అనేక గ్రామాలకు వెళ్లే రహదారుల్లో తిరిగే వాహనాల సంఖ్య కూడా మునుపటి కన్నా తగ్గిపోయింది. పగటి పూట ఎండ కనిపిస్తే జనం ఉపశయనం పొందేందుకు కాసేపు ఎండలోకి వెళుతునారు. చలి తీవ్రత అధికం కావడంతో ఎక్కవ మంది జర్కిన్లు, స్వెటర్లు, మఫ్లర్లు, మంకీ క్యాపులను వాడుతున్నారు. చలితీవ్రత అధికం కావడంతో కంబళ్లు, దుప్పట్లకు డిమాండ్ మరింతగా పెరిగింది. అత్యవసర పనులపై బయటికి వెళ్లేవారితో పాటు బతుకు పోరాటం చేసే వారు చలిమంటలను ఆశ్రయించాల్సి వస్తోంది. మరోవైపు కోతకు వచ్చిన టమాట పంటకు మచ్చలు, బంగాళాదుంపకు ఆకుమాడు రోగం వ్యాపిస్తోందని రైతులు వాపోతున్నారు. ఇదంతా ఉష్ణోగ్రతల మార్పు కారణంగానే సంభవిస్తోందని అధికారులు సైతం అభిప్రాయపడుతున్నారు.

పెండింగ్ చలానాలు రద్దు చేయాలి

- ఆటో కార్మికుల సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టండి

- తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులకు వినతి

విశాలాంధ్ర-తిరుపతి: ఆటో మోటార్ వాహనాలపై పెండింగ్‌లో ఉన్న ఆర్టీవో పోలీస్ ఈ-చలానాలను తక్షణమే రద్దు చేయాలని ప్రతి ఆటో కార్మికునికి బ్యాంకుల ద్వారా రుణాలు మంజూరు చేయించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పి.మురళి ఏఐటియుసి జిల్లా కార్యదర్శి కె.రాధాకృష్ణ డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక ఆసుపత్రి వద్ద తిరుపతి శాసనసభ్యులు ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులుకి ఆటో వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త ఆందోళనలో భాగంగా ఆటో కార్మికుల సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా గత ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెంబర్ 21 31 అత్యంత ప్రమాదకరంగా ఆటో కార్మికుల జీవితాలు ఇబ్బందులు గురి చేసే పద్ధతులలో ఉన్నందున తక్షణమే ఆ జీవాలను రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఆటో డ్రైవర్స్ అండ్ మోటార్ వాహన కార్మికులకు రాష్ట్రవ్యాప్తంగా ఈఎస్ఐ పీఎఫ్ పెన్షన్‌తో కూడిన సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని అదేవిధంగా బ్యాడ్జి ఉన్న ట్రక్ డ్రైవర్ కు 15000 రూపాయలు ఇస్తామని డీజిల్ పెట్రోల్ థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్ కల్పిస్తామని కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు హామీ ఇచ్చిందని, ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని వారు కోరారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇష్టానుసారంగా పెంచుతున్న పెట్రోల్ డీజిల్

2లో

వేగంగా.. పారదర్శకంగా..!

- పోలీస్ సేవలు ఇకపై సులభతరం

- ప్రజల సౌకర్యార్థం అందుబాటులోకి పోలీస్ శాఖ వెబ్‌సైట్

- జిల్లా ఎస్పీ సుబ్బారాయుడు

విశాలాంధ్ర-తిరుపతి కార్పొరేషన్: పౌర సమాజానికి అత్యంత వేగంగా, పారదర్శకంగా ఇకపై పోలీస్ సేవలు అందుబాటులోకి రానున్నాయని తిరుపతి ఎస్పీ సుబ్బారాయుడు స్పష్టం చేశారు. సామాన్య ప్రజలకు సులభతరంగా పోలీస్ సేవలు అందుబాటులోకి తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నట్లు ఆయన చెప్పారు. బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రత్యేకంగా తిరుపతి పోలీస్ పేరిట రూపొందించిన వెబ్‌సైట్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా పోస్టర్లను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ ప్రజలకు సౌకర్యవంతంగా, సులభతరంగా, అత్యంత వేగంగా, పూర్తి జవాబుదారీగా ఉండేందుకు విధివిధానాలు రూపొందించినట్లు ఆయన పేర్కొన్నారు. నూతనంగా రూపొందించిన వెబ్సైట్ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పోలీస్ సేవలు వినియోగించుకునేందుకు వెబ్‌సైట్ https:// Tirupatipolice.ap.gov.in యాక్సెస్ చేయవచ్చు అని అన్నారు. కార్యక్రమంలో అడిషనల్ యస్.పి వెంకటరావు అడ్మిన్, యన్.వెంకటేశ్వర్ రావు జాయింట్ డైరెక్టర్ (ఐ.టి), డిస్ట్రిక్ట్ ఇంఫోర్మటిక్ ఆఫీసర్ బి.కే సుధాకర్ పాల్గొన్నారు.

చిత్తూరు జిల్లా పోలీసులకు ఏబిసిడి అవార్డు

విశాలాంధ్ర-చిత్తూరు: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీసు శాఖ నేర పరిశోధనలో ప్రతిష్టాత్మకంగా ఇవ్వబడే ఏబిసిడి అవార్డు చిత్తూరు జిల్లా పోలీసులకు లభించింది. చిత్తూరు జిల్లా గుడిపాల మండలంలో జూలై 7వ తేదీన జరిగిన ఏటీఎం దొంగతనం కేసులో కరుడుగట్టిన అంతర్రాష్ట్ర ముద్దాయిని అరెస్ట్ చేసినందుకు గాను ప్రతిష్టాత్మక ఏబిసిడి అవార్డులో మొదటి స్థానాన్ని చిత్తూరు పోలీసులు కైవసం చేసుకున్నారు. ఆంధ్రప్రదేశ్ పోలీసు శాఖ రాష్ట్ర వ్యాప్తంగా ఉత్తమ నేర పరిశోధన చేసిన కేసులకు గాను ఈ అవార్డును ప్రకటించుచున్నారు. ఈ క్రమంలో ఈ ఏడాది జూలైలో గుడిపాలలో చోటుచేసుకున్న ఏటీఎం దొంగతనం కేసును అత్యంత త్వరితగతిన పరిష్కరించి, చాకచక్యంగా ఒక ముద్దాయిని అరెస్ట్ చేయడంలో సాహసోపేతమైన నైపుణ్యాన్ని చూపిన చిత్తూరు సబ్ డివిజన్, వెస్ట్ సర్కిల్ పోలీసుల కృషిని గౌరవిస్తూ, మొదటి బహుమతిగా లక్ష రూపాయలు ప్రదానం చేయడం జరిగింది. ఈ అవార్డును విజయవాడలోని డి.జి.పి ద్వారక తిరుమలరావు, చేతులమీదుగా చిత్తూరు జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు, గత వెస్ట్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రవిశంకర్ రెడ్డి, టెక్నికల్ టీం సభ్యులు దేవరాజులు గోపి, నవీన్‌లు అందుకున్నారు.

రుణాలు మంజూరు చేయండి

(మొదటి పేజీ తరువాయి) సంబంధించిన రుణాలను బ్యాంకర్లు సకాలంలో మంజూరు చేయాలనీ తెలిపారు. కౌలు రైతు కార్డులను రెన్యువల్ చేసుకోవాల్సిన కౌలు రైతులను గుర్తించి రెన్యువల్ చేసేలా చర్యలు తీసుకోవాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్స్ కు సంబంధించి ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు రుణాలు మంజూరు చేయడంలో ఎలాంటి జాప్యం చేయరాదని తెలిపారు. బ్యాంకర్లు ప్రభుత్వ ప్రాధాన్యత గల పథకాలపై ప్రత్యేక దృష్టి పెట్టి లక్ష్యం మేరకు రుణాలను మంజూరు చేయాలని తెలిపారు. జిల్లాలో ఫైనాన్సియల్ లిటరసీ కార్యక్రమంలో భాగంగా డిజిటల్ లావాదేవీల పై ప్రజలకు అవగాహన కల్పించేలా ప్రత్యేక శిబిరాలను నిర్వహించాలని తెలిపారు. పీఎంపిబి మరియు పీఎం జెజెబివై కింద వీటిపై విరివిగా అర్హులను నమోదు చేయవలసిందిగా తెలిపారు. అర్హులైన అందరికీ కొత్త రుణాలను మంజూరు చేయవలసిందిగా తెలిపారు. ప్రత్యేకించి స్టార్ట్ అప్ ఇండియా పై ప్రతి ఒక్క బ్యాంకు వారు నిర్దేశించిన టార్గెట్‌ను పూర్తి చేయవలసినదిగా కలెక్టర్ తెలిపారు. ఎల్డిఓ పూర్ణిమ డిజిటల్ లావాదేవిలను గ్రామీణ ప్రాంతాల్లో అవగాహన కల్పించి వారికి పూర్తి డిజిటల్ పేమెంట్ చేసుకొనుటకు వారిని ప్రోత్సహించాల్సిందిగా బ్యాంక్ అధికారులకు సూచించారు. హౌసింగ్ లోన్ తీసుకున్న కస్టమర్ కి రూఫ్ టాప్ సోలార్ సిస్టం కింద రెండు లక్షల రూపాయలు లోన్ అమౌంట్ తీసుకున్న వారికి రూ. 78,000 సబ్సిడీ రూపంలో తిరిగి పొందగలరని ఈ సందర్భంగా ఎల్డిఎం తెలిపారు. ఈ కార్యక్రమంలో నాబార్డ్ డిడిఎం సునీల్, డిఆర్డిఏ పిడి శోభన్ బాబు, మెప్మా పీడీ రవీంద్ర, డిడి డిఐసి మారుతి ప్రసాద్, పిడి ఏపిఎంఐపి సతీష్, ప్రభుత్వ రంగ ప్రైవేట్ రంగ బ్యాంక్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

దిశ సమావేశం! చర్చించిన అంశాలపై ఫాలోఅప్

జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్

విశాలాంధ్ర-తిరుపతి కలెక్టరేట్: తిరుపతి జిల్లా సమన్వయ అభివృద్ధి మరియు పర్యవేక్షణ కమిటీ (దిశ) సమావేశంలో గతంలో చర్చించిన పలు అంశాలపై తీసుకున్న చర్యలపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ ఫాలో అప్ సమావేశం నిర్వహించి అధికారులకు దిశా నిర్దేశం చేశారు. బుధవారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లాలో కేంద్ర ప్రభుత్వ పథకాల అమలుపై గత దిశా సమావేశంలో చర్చించిన అంశాలపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గత దిశా సమావేశంలో తీసుకున్న నిర్ణయాలపై శాఖల వారీగా వారు చేపట్టిన చర్యలపై సమీక్షించి కేంద్ర ప్రభుత్వ పథకాలు అర్హులైన వారికి అందించడంలో అధికారులు చిత్తశుద్ధితో కృషి చేయాలనీ సూచించారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ, హౌసింగ్, గ్రామీణ అభివృద్ధి శాఖ, డ్వామా, మత్స్య శాఖ తదితర శాఖల పురోగతిపై సమీక్షించి దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ జుబేదా, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

చిత్తూరు నియోజకవర్గంలో 50 వేలు దాటిన తెదేపా సభ్యత్వ నమోదు

విశాలాంధ్ర-చిత్తూరు: చిత్తూరు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు 50,000 దాటిన శుభ సందర్భాన్ని పురస్కరించుకొని బుధవారం సాయంత్రం చిత్తూరు శాసనసభ్యులు గురజాల జగన్ మోహన్ ఆధ్వర్యంలో శాసనసభ్యులు కార్యాలయం ప్రజా దర్బార్ నందు ప్రత్యేక అభినందన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పార్టీ సభ్యత్వ నమోదులో కృషి చేసిన కార్యకర్తలు, నాయకులను ఎమ్మెల్యే అభినందించారు. గడువులోగా మరింత మంది ద్వారా పార్టీ సభ్యత్వ నమోదు చేయించాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. రాష్ట్రంలోని చిత్తూరు నియోజకవర్గాన్ని మొదటి స్థానంలో నిలిపేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గంలో తెదేపా సభ్యత్వ నమోదు 50,000 దాటిన శుభ సందర్భాన్ని పురస్కరించుకొని ఎమ్మెల్యే పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి ఆనందాన్ని పంచుకున్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బీఎన్ రాజసింహులు, చిత్తూరు అసెంబ్లీ నియోజకవర్గ పరిశీలకులు సునీల్ కుమార్ చౌదరి, డెప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, కార్పొరేటర్ అశోక్ కుమార్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బాలాజీ నాయుడు, వైవి రాజేశ్వరి, పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

పెండింగ్ చలానాలు రద్దు చేయాలి

(మొదటి పేజీ తరువాయి) ధరలతో పాటు నిత్యావసర సరుకులు ధరలు పెంచడంతో ఆటో కార్మికులు పూటకడవడం కష్టమై పోతున్నదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ఏర్పడి ఆరు నెలలు గడుస్తున్నా ఆటో కార్మికుల సమస్యలపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గానీ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గాని స్పందించకపోవడం అత్యంత బాధాకరమన్నారు. తక్షణమే ఆటో కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేయాలని లేని పక్షంలో ఆటో కార్మికుల చెత్త చాట్ ఎందుకు పెద్ద ఎత్తున ఆందోళన చేయాల్సి వస్తుందని వారు హెచ్చరించారు. ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు స్పందిస్తూ తక్షణమే ఆటో కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని మీ సమస్యల పరిష్కారానికి మీకు తోడుగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్నం పెంచలయ్య ఏఐటీయూసీ నగర కార్యదర్శి ఎన్డి రవి ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.శివ ఆటో వర్కర్స్ యూనియన్ నగర కార్యదర్శి వెంకటేష్ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కార్యదర్శి మహేంద్ర ఆటో కార్మికుల నాయకులు శ్రీనివాసులు ప్రమీల పార్వతి తదితర నాయకులు పాల్గొన్నారు.

నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరి

విశాలాంధ్ర-తిరుపతి కార్పొరేషన్: తుడా ఆధ్వర్యంలో రాయల చెరువు రోడ్డులో నిర్మిస్తున్న తుడా టవర్స్ నిర్మాణ పనులను తుడా ఉపాధ్యక్షులు, నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య పరిశీలించారు. బుధవారం నగరంలోని రాయల్ చెరువు రోడ్లో నిర్మిస్తున్న తుడా టవర్స్ ని ఇంజినీరింగ్ అధికారులతో కలసి తనిఖీ చేశారు. నాణ్యతా ప్రమాణాలకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం తుడా కార్యాలయంలో అధికారులతో సమావేశమై సమీక్షించారు. తుడా టవర్స్ లో కల్పిస్తున్న వసతులు, ఇప్పటి వరకు జరిగిన పనుల వివరాలను అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యక్షులు మౌర్య మాట్లాడుతూ తుడా టవర్స్ నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, పనుల్లో వేగం పెంచాలని అన్నారు. తుడా టవర్స్ వివరాలు తెలుపుతూ సిద్ధం చేసిన బ్రోచర్లను అందించాలని అన్నారు. టవర్స్‌లో వినియోగించనున్న మెటీరియల్స్, పెయింట్లను స్వయంగా పరిశీలించి అధికారులకు సలహాలు, సూచనలు ఇచ్చారు. పనులు ఆలస్యం అవుతున్నాయని, త్వరగా పూర్తి చేయాలని అన్నారు. ఫిబ్రవరిలో వేలం నిర్వహించేలా జనవరి నెలాఖరులోపు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఉపాధ్యక్షుల వెంట సెక్రటరీ వెంకట నారాయణ, సూపరింటెండెంట్ ఇంజినీర్ కృష్ణారెడ్డి, ఈఈ రవీంద్ర, డిఈ బాషా, ఏఈ షణ్ముగం, కెపిసి సంస్థ ఈడి సుశీల్ కుమార్ తదితరులు ఉన్నారు.

బస్ షెల్టర్ నిర్మాణం కొరకు భూమి పూజ

విశాలాంధ్ర-చౌడేపల్లి: మండలంలోని చారాల పి హైస్కూల్ ముందర 1987-88 పూర్వ విద్యార్థుల సహకారంతో చౌడేపల్లి మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చారాల యందు సుమారు 2.00 లక్షల అంచనా వ్యయంతో బస్ షెల్టర్ నిర్మాణం చేపట్టడం, విద్యార్థిని విద్యార్థుల సౌకర్యార్థం మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ముద్దప్ప, జనార్దన్ రాజు, ఉపాధ్యాయులు సురేంద్రబాబు నారాయణప్ప, శరత్ చంద్రబాబు, రామకృష్ణ, శివకుమార్, సహదేవ సుబ్రహ్మణ్యం, రాజేశ్వరి, అరుణ వరలక్ష్మి, నీలవేణి, తల్లిదండ్రులు ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం - హార్స్ షో

విశాలాంధ్ర-తిరుపతి రూరల్: తిరుపతి లెఫ్టినెంట్ కల్నల్ అనుప్ ఆర్ ఆధ్వర్యంలో సంఘ భావాన్ని పెంపొందించడం మరియు సమాజానికి మంచి సహకారం అందించడం అనే లక్ష్యంతో రక్తదాన శిబిరం నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ యువజన మరియు క్రీడల శాఖ మంత్రి శ్రీ మండపల్లి రామప్రసాద్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కల్నల్ సతీందర్ దహియా, జీపీ సీడీఆర్ ఎన్‌సీసీ, డాక్టర్ రమణ, వైస్ ఛాన్సలర్, ఎస్వీవీ యూనివర్సిటీ అధికారులు, ఎస్వీ యూనివర్సిటీకి చెందిన ప్రముఖులు, ఎన్‌సీసీ యూనిట్ల ఆర్మీ సిబ్బంది, సివిల్ సిబ్బంది, క్యాడెట్లు పాల్గొన్నారు. తిరుపతిలోని ప్రభుత్వ ఆసుపత్రి రక్తనిధికి 75 మంది క్యాడెట్లు పోఫ్ ఎన్‌సిసి రక్తదానం

చేశారు. ఈ కార్యక్రమం తరువాత యొక్క క్యాడెట్‌చే అద్భుతమైన హార్స్ షో జరిగింది. మంత్రికి క్యాడెట్లు గౌరవ వందనం సమర్పించి సత్కరించారు. మెజెస్టిక్ ఆర్మీ గుర్రంపై క్యాడెట్లు దూకడం, ప్రతి అడ్డంకులను ఆత్మవిశ్వాసంతో మరియు ఖచ్చితత్వంతో క్లియర్ చేస్తూ ధైర్యం మరియు నాయకత్వ విలువలను ప్రతిధ్వనించింది. క్యాడెట్లు మహిమా రాజు, లోకేష్, అంజలి, ఆర్మీ నాయక్ ఆర్మీ గుర్రాలు గుడ్ లక్, రోమన్ ఫామ్, గగన్, రాణిలపై జంపింగ్ చేశారు. కేడ్స్ ద్వారా ఫైర్ జంప్‌ను క్లియర్ చేయడం ఒక ఊపిరి పీల్చుకునే ప్రదర్శన. ఒక చేత్తో ఈటెతో హడావిడిగా దూసుకుపోతూ మరో చేత్తో గుర్రాన్ని అదుపు చేస్తూ కచ్చితంగా కొయ్యలను తీసుకుంటూ క్యాడెట్లు థ్రిల్లింగ్‌గా టెంట్ పెగ్గింగ్ ఈవెంట్‌లో అసాధారణ నియంత్రణ, ఖచ్చితత్వం ప్రదర్శించడం ప్రేక్షకుల కరతాళ ధ్వనులను అందుకుంది. మంత్రి తన ప్రసంగంలో దేశాభివృద్ధిలో యువత పాత్రను నొక్కిచెప్పారు. దేశ యువతలో ఐక్యత మరియు క్రమశిక్షణను పెంపొందించడంలో ఎన్‌సిసి పోషించిన పాత్రను ఆయన ప్రశంసించారు.

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించిన జిల్లా పంచాయతీ అధికారి

విశాలాంధ్ర-తిరుపతి: రేణిగుంట గ్రామపంచాయతీ కార్మికులు తమ సమస్యలను పరిష్కరించాలని మంగళవారం పంచాయతీ కార్యదర్శికి సమ్మె నోటీసును ఏఐటీయూసీ ఆధ్వర్యంలో అందివ్వడం జరిగింది. ఆ విషయాన్ని రేణిగుంట గ్రామ పంచాయతీ కార్యదర్శి మణి సర్పంచ్ నగేష్ జిల్లా పంచాయతీ అధికారి సుశీల దేవికి సమాచారం అందివ్వడం జరిగింది. వెంటనే స్పందించిన జిల్లా పంచాయతీ అధికారి సుశీల దేవి. పంచాయతీ కార్మిక సంఘం నాయకులను వెంటనే పిలిపించుకుని తన చాంబర్లో చర్చలు జరపడం జరిగింది. ఈ చర్చల్లో ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు ఎన్.చంద్రశేఖర్ రెడ్డి ఏఐటియుసి శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి వై ఎస్ మణి గ్రామపంచాయతీ నాయకులు సుబ్బరాజు చంద్రకళ శ్రీనివాసులు షణ్ముగం కృష్ణమూర్తిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మా జీతాలలో కట్ చేసిన పిఎఫ్ డబ్బులు మా ఖాతాలలో జమచేయడం లేదని గత 2 సంవత్సరాలుగా యూనిఫామ్ గానీ సోపులు ఆయిలు గ్లౌజులు ఇవ్వడం లేదని. మాకు జీతాలు రూ.12 వేలు మాత్రమే ఇస్తున్నారని చుట్టుపక్కల పంచాయతీలో 15వేలు 17వేలు ఇస్తున్నారని. మేడం దృష్టికి తీసుకురాగా వెంటనే పంచాయతీ కార్యదర్శి తో మాట్లాడి సంక్రాంతి పండుగ లోపు యూనిఫామ్లు పిఎఫ్ డబ్బులు వారి వారి ఖాతా లలో జమచేయాలని. లేనిపక్షంలో మీపై చర్యలు తీసుకోవాల్సి వస్తుంది అని గట్టిగా పంచాయతీ కార్యదర్శిని ఆదేశించడం జరిగింది. జిల్లా పంచాయతీ అధికారి సుశీల దేవి మాటలకు సానుకూలంగా స్పందించిన యూనియన్ నాయకులు 25వ తేదీ నుండి చేపట్టాలనుకున్న సమ్మెను వాయిదా వేయడం జరిగిందిఅలాగే జీతాలను కూడా పంచాయతీ బడ్జెట్ను దృష్టిలో పెట్టుకొని జీతాలు పెంచే విధంగా తగు చర్యలు తీసుకుంటామని ఆమె హామీ ఇచ్చారు.

భారీగా టిడిపి సభ్యత్వ నమోదు

విశాలాంధ్ర-రామకుప్పం: మండల కేంద్రమైన మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలోని 73వ వార్డుకు సంబంధించి తెలుగు దేశం పార్టీ మండల అధ్యక్షుడు ఆనంద రెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొంటున్నారు ఈ సందర్భంగా బుధవారం ఆనంద రెడ్డి మాట్లాడుతూ మండల కేంద్రంలోని మక్కా మసీదు వైయస్ఆర్ సర్కిల్ పరిసరాల లోని ప్రజలు నుండి సభ్యత్వ నమోదు కార్యక్రమానికి విశేష ఆదరణ లభిస్తోందని తెలిపారు బూత్ నెంబర్ 73 లో టిడిపి సభ్యత్వ నమోదు అధిక సంఖ్యలో నమోదు చేయడం జరిగిందని తెలిపారు అదేవిధంగా టిడిపి సభ్యత్వం నమోదు చేసుకున్న వారికి ఐదు లక్షల రూపాయల వరకు బీమా తో పాటు ఎన్టీఆర్ ఆరోగ్యశ్రీ వైద్య సేవలు వర్తిస్తుందని ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఆంజనేయ రెడ్డి, సీతాపతి, సలాం సాబ్, మహమ్మద్ రఫీ, ఆదిల్ బాషా, మెకానిక్ చాంద్ బాషా, పద్మనాభ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రుయా అభివృద్ధికి కృషి చేస్తాం: ఎమ్మెల్యే ఆరణి

- ప్రతిపాదనలు సిద్ధం చేయండి
- ఉప్పరపల్లి రోడ్డు ప్రమాద బాధితులకు ఎమ్మెల్యే పరామర్శ

విశాలాంధ్ర-తిరుపతి కార్పొరేషన్: పేదల ఆసుపత్రి రుయా అభివృద్ధికి కృషి చేస్తామని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు అన్నారు. ఆ మేరకు అధికారులు కావలసిన సదుపాయాలు, వసతులకు సంబంధించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. రూరల్ మండలం ఉప్పరపల్లి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారిని రుయా ఆసుపత్రిలో బుధవారం ఎమ్మెల్యే పరామర్శించారు. వారికి అందిస్తున్న చికిత్స వివరాలను సూపరిండెంట్ రవి ప్రభును అడిగి తెలుసుకున్నారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని సూపరిండెంట్ను ఆదేశించారు. క్షతగాత్రులను పరామర్శించే సమయంలో ఆసుపత్రిపై పెచ్చులు ఊడటాన్ని ఊడి ఉండటాన్ని ఆయన పరిశీలించారు. ఆస్పత్రిలోని ఏపి భవంతుల్లో పెచ్చులు ఊడయో వాటి మరమ్మతుకు అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆయన సూపరింటెండెంట్ను ఆదేశించారు. త్వరలో జరిగే హెచ్డిఎస్ సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంఓ హరికిరణ్, వైద్యులు, జనసేన నగర అధ్యక్షులు రాజారెడ్డి, బాబ్జీ, సుధాకర్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

అద్దె బస్సులు వద్దు... కొత్త బస్సులు ముద్దు

విశాలాంధ్ర-తొట్టంబేడు: ఆర్టీసీ సర్వతోముఖా భివృద్ధి సాధించాలన్నా.. ప్రజా రవాణా సౌకర్యాలు మెరుగుపడాలన్నా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అద్దె బస్సుల స్థానంలో కొత్త బస్సులు ఏర్పాటు చేయాలని నేషనల్ మజ్దూర్ యూనియన్ తిరుపతి జిల్లా కార్యదర్శి బీఎస్ బాబు డిమాండ్ చేశారు. శ్రీకాళహస్తి పట్టణంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో ఎన్ఎంయు సర్వసభ్య సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన బీఎస్ బాబు మాట్లాడుతూ... ఏపీఎస్ఆర్టీసీలో ఓల్డ్ పెన్షన్ విధానం లేకపోవడం వలన ఉద్యోగులు తీవ్ర అసంతృప్తితో ఉన్నారన్నారు. పెన్షన్ విధానం లేని విలీనాన్ని తాము ఒప్పుకుని ఉండే వాళ్ళం కాదన్నారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకాన్ని అమలు చేయడానికి ముందే అద్దె బస్సుల స్థానంలో కొత్త బస్సులు ఏర్పాటు చేయాలని... ఖాళీలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. తద్వారా ఆర్టీసీ పురోగతి సాధించడంతో పాటు నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు దక్కే వీలుంటుందని తెలియజేశారు. శ్రీకాళహస్తి ఆర్టీసీ డిపో పరిధిలో పెద్ద సంఖ్యలో అద్దె బస్సులు నడుపుతున్నారని... ఇది ఎంత మాత్రమూ డిపో అభివృద్ధికి, ఉద్యోగుల సంక్షేమానికి దోహద పడదన్నారు. వెంటనే ఈ విధానానికి స్వస్తి పలికి బస్టాండ్ లో మౌలిక వసతుల మెరుగుకు చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి చెంచులయ్య, జిల్లా అధ్యక్షులు పెరుమాల్, ఉపాధ్యక్షులు గుణశేఖర్, జిల్లా ముఖ్య సలహాదారు వైడీ కుమార్, డిపో అధ్యక్షులు మురళీ, డిపో కార్యదర్శి జీవన్ కుమార్, డిపో చైర్మన్ సాధిక్ తదితరులు పాల్గొన్నారు.

క్షేత్ర స్థాయిలో పెండింగ్ ఎలక్ట్రిక్ పవర్ లైన్ షిఫ్టింగ్ పనులు పరిశీలన

విశాలాంధ్ర-రేణిగుంట: రేణిగుంట విమానాశ్రయం సమీపంలోని 132 హెచ్ఇటి అండర్ గ్రౌండ్ పవర్ కేబుల్ లైన్ 6 పనులకు సంబంధించి ఏపీ ట్రాన్స్కో వారు షిఫ్టింగ్ పనులు చేపట్టాల్సి ఉండగా ఈ అంశంపై ఉన్నతాధికారులకు నిధుల కొరకు ప్రతిపాదనలు పంపిన నేపథ్యంలో ఈ అంశంపై అలాగే 33 కెవి అండర్ గ్రౌండ్ పవర్ కేబుల్ మూడు మరియు 8 అండర్ గ్రౌండ్ పవర్ కేబుల్ లు షిఫ్టింగ్ అంశాలపై క్షేత్ర స్థాయిలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్, ఆర్డీఓ శ్రీకాళహస్తి భాను ప్రకాష్ రెడ్డి సంబంధిత విమానాశ్రయ, ఏపీ ట్రాన్స్ కో, ఏపీ ఎస్పీడీసీఎల్ అధికారులతో కలిసి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. అనంతరం ఈ అంశంపై అధికారులకు పలు సూచనలు చేసి పనులు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎస్పీడిసిఎల్ ఈఈ చంద్ర శేఖర్, ఏపీ ట్రాన్స్కో అధికారులు, రేణిగుంట తహశీల్దార్ సురేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

అపరిశుభ్రంగా నీటి ట్యాంకు.. కలుషిత నీరే దిక్కు

విశాలాంధ్ర-బుచ్చినాయుడు కండ్రిగ: అసలే వర్షాకాలం.. కొండ ప్రాంతం.. వాతావరణంలో వచ్చిన మార్పులతో ఒకవైపు సీజనల్ వ్యాధులు ప్రబలుతుంటే మరోవైపు నీటి కలుషితమవుతున్న సంఘటన మండలంలోని కాటూరు గ్రామంలో బుధవారం చోటు చేసుకుంది. కాటూరు పంచాయతీ మూడు ఎస్సీ కాలనీలు, రెండు హరిజనవాడలు అరుంధతి వాడ, ఊరుతో కలిపి సుమారు 2500 మంది జనాభా కలిగిన మేజర్ పంచాయతీగా ఉంది. ఎస్టి కాలనీకి, ఎస్సీ కాలనీకి ఓవర్ హెడ్ ట్యాంకు ద్వారా త్రాగునీటిని సరఫరా చేసే పైపులైన్ నుంచి నీరు లీకేజీ అవడంతో కలుషితమైన నీరుతాగాల్సిన పరిస్థితి ఏర్పడిందం టూ గ్రామ ప్రజలు వాపోతున్నారు. గ్రామంలో ఏర్పాటు చేసిన పైపులైన్లు, అక్కడక్కడా అమర్చిన గేట్ వాల్స్ దెబ్బతిన్నాయి. కురుస్తున్న వర్షాలతో ఆ గుంతల్లో మురికి నీరు చేరి పైపు లైన్ ద్వారా నీరు సరఫరా కావడంతో త్రాగునీరు కలుషితమవుతోంది. గ్రామానికి ఎగువన కొండ ఉండడంతో వాగు వంకలనీరు గ్రామం చుట్టూ చెరువులు ఉండడంతో నీటి ప్రవాహం గ్రామం మీదకి ఎక్కువ శాతం వరద ప్రవహిస్తుంది. ప్రధాన పైపులైన్తో పాటు వీధిలో సరఫరా అయ్యే పైపులైను లీకేజీ కావడంతో నీరు కలుషితం అవుతున్నాయి. త్రాగునీటి ట్యాంక్ శుభ్రపరచకపోవడంతో కలుషితమైన నీరు తాగాల్సివస్తుందని ప్రజలు వాపోతున్నారు. రెండు నెలలకు ఒక్కసారి కూడా ఓవర్ హెడ్ ట్యాంక్ శుభ్రం చేయడం లేదు. మంచినీరు సరఫరా చేయాల్సిన పంచాయతీ అధికారులు నిద్రావస్థలో ఉండటం వలన. ప్రజలు అనారోగ్యాలకు గురవుతున్నారు. ఓవర్ హెడ్ ట్యాంకులోపల పేరుకుపోయిన పాచిని బ్లీచింగ్ పౌడర్తో శుభ్రపరచాల్సిన అధికారులు మరిచారు. గేటు వాల్ వద్ద కూడా అదే దుస్థితి. గ్రామీణ ప్రాంతాల్లో తాగునీరు మరియు పారిశుధ్య సౌకర్యాలను అందించడానికి గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుధ్య విభాగం అధికారులు పట్టించుకోక పోవడంతో గ్రామాల్లో వ్యాధులు ప్రబలుతున్నాయి. గ్రామంలో నెలకొన్న పరిస్థితులపై పంచాయతీ, ఆర్డబ్ల్యూఎస్ అధికారులు దృష్టి పెట్టి మంచినీరు సరఫరా చేసే విధంగా చర్యలు చేపట్టవలసిన అవసరం ఎంతైనా ఉంది.

సాంఘిక సంక్షేమ వసతి గృహాల మరమ్మతులకు నిధులు మంజూరు

జిల్లా కలెక్టర్ డా. ఎస్.వెంకటేశ్వర్

విశాలాంధ్ర-తిరుపతి కలెక్టరేట్: మన రాష్ట్ర ప్రభుత్వం చరిత్రలో ఎన్నడూ లేని విధంగా పెద్ద ఎత్తున సాంఘిక సంక్షేమ వసతి గృహాల మరమ్మత్తులకు నిధులు మంజూరు చేయడం ఎంతో హర్షించదగినదని, వసతి గృహాల్లో పిల్లలను బాధ్యతగా తమ సొంత పిల్లలను చూసుకునే విధంగా చూసుకోవాలని, అలాగే వసతి గృహాల మరమ్మత్తులు నాణ్యతగా చేపట్టాలని సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ పేర్కొన్నారు. బుధవారం మధ్యాహ్నం స్థానిక కలెక్టరేట్ మినీ సమావేశ మందిరం నందు సాంఘిక సంక్షేమ వసతి గృహాలపై సాంఘిక సంక్షేమ శాఖ అధికారులతో, ఇంజినీరింగ్ అధికారులతో జిల్లా కలెక్టర్ డా. ఎస్.వెంకటేశ్వర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా మునుపెన్నడూ సాంఘిక సంక్షేమ వసతి గృహాల మరమ్మత్తులకు ఇంత పెద్ద ఎత్తున నిధులు కేటాయించలేదని, ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంక్షేమ శాఖ వసతి గృహాలపై ప్రత్యేక దృష్టి సారించి, విద్యార్థులకు వసతి గృహాలలో మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనకు పెద్ద ఎత్తున నిధులు కేటాయించారని, ఇందులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహాల మరమ్మత్తులకు 810 సాంఘిక సంక్షేమ వసతి గృహాలకు గాను 132.96 కోట్ల రూపాయల ను మంజూరు చేసి నాణ్యతగా చేపట్టాలని మార్గదర్శకాలు విడుదల చేశారని తెలిపారు. మన జిల్లాలో 55 సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహాల మరమ్మత్తులకు గాను 6.34 కోట్ల రూపాయలను కేటాయించారని తెలుపుతూ, సాంఘికట సంక్షేమ వసతి గృహాలలో అవసరమైన మరమ్మత్తులు మాత్రమే చేపట్టాలని, నాణ్యతగా చేయాలని కలెక్టర్ ఆదేశించారు. సదరు వసతి గృహాలలో మరుగుదొడ్ల రిపేరీ అందులో రన్నింగ్ వాటర్ ఉండేలా ఏర్పాటు, ప్రతి కొళాయికి ట్యాప్ ఉండేలా, ట్యూబ్ లైట్లు ఏర్పాటు, ఎలక్ట్రికల్ వైరింగ్, ఎల్ఈడి బల్బుల ఏర్పాటు, కిటికీలకు దోమల మెష్, అన్ని గదులకు తలుపులు, గదులలో లీకేజ్ లేకుండా మరమ్మత్తులు, ఫ్లోరింగ్ మరమ్మత్తులు, బాలికల వసతి గృహాలకు కాంపౌండ్ వాల్ వంటివి మంజూరు మేరకు మరమ్మత్తు పనులని చేపట్టి నాణ్యతగా ఎలాంటి లోపాలు లేకుండా చేపట్టాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ నాసిరకం పనులను ఒప్పుకునేది లేదని తప్పకుండా సంబంధిత అధికారులు, ఎగ్జిక్యూటింగ్ ఏజెన్సీ పై చర్యలు ఉంటాయని కలెక్టర్ హెచ్చరించారు. సాంఘిక సంక్షేమ శాఖ హాస్టల్ మరమ్మతుల కొరకు ఏపీ ఈడబ్ల్యు ఐడిసి ఇంజినీరింగ్ అధికారులు ప్రభుత్వం విడుదల చేసిన నిధులను సకాలంలో సద్వినియోగం చేసి పనులు నాణ్యతగా చేపట్టాలని సూచించారు. సదరు మరమ్మత్తు పనులను గౌరవ ప్రజా ప్రతినిధులు వాటి పురోగతిని, నాణ్యతను ప్రత్యక్షంగా పర్యవేక్షించాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా బాల వీరాంజనేయ స్వామి తెలిపారని అన్నారు. సాంఘిక సంక్షేమ వసతి గృహాల మరమ్మతులకు ప్రభుత్వం ఎంత పెద్ద ఎత్తున నిధులను కేటాయించి నందుకు పలువురు విద్యార్థులు, పిల్లల తల్లిదండ్రులు, సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహాల అధికారులు, సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో సాంఘిక సంక్షేమ మరియు సాధికార అధికారి చెన్నయ్య, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఏపీ ఈడబ్ల్యుఐడీసీ బాల సుబ్రమణ్యం రెడ్డి, సహాయ సాంఘిక సంక్షేమ అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ రహదారి కోసం రెండోసారి స్థల సేకరణ ప్రకటనపై గ్రామ ప్రజల నుండి వ్యతిరేకత

విశాలాంధ్ర-పుత్తూరు: గతంలో జాతీయ రహదారి కోసం ప్రభుత్వం అడిగిన వెంటనే ఇళ్ల స్థలాలను పూర్తిగా వదిలేయడం జరిగింది గత హైవే సర్వే ప్రకారం మార్కింగ్ చేసిన తర్వాత ఉన్న కొద్దిపాటి స్థలాల్లో ఇల్లులు నిర్మించుకోవడం జరిగింది. మరలా ఇప్పుడు సర్వీస్ రోడ్ కోసం భూసేకరణ కార్యక్రమంలో భాగంగా ప్రస్తుతం నిబంధన నివాసముంటున్న ఇళ్లను ఎక్కడ పోగొట్టుకుంటామని బాధలు పడుతూ, భయాందోళనకు గురి అవుతున్నారు. కావున ఈరోజు నగరి ఆర్డీవో సమస్యలను విన్నవిస్తూ వినతి పత్రం ఇవ్వడం జరిగింది, ప్రస్తుత నివాసం ఉంటున్న ఇంటి స్థలాలు ఇల్లులు మాత్రమే వారికి ఉన్నాయి, వాటిని కూడా జాతీయ రహదారి విస్తరణలో భాగంగా రెండవసారి తీసుకుంటే మేము ఎలా బతకాలి ఎక్కడ నివసించాలని ఆవేదనతో ఆర్డీవో దృష్టికి తీసుకొని రావడం జరిగింది. ఈ ప్రాంతంలోని స్కూలు చర్చిలు కూడా ఉన్నాయి. కావున అధికారులు వీటన్నిటిని దృష్టిలో పెట్టుకుని మా ఇల్లు మాకు దక్కే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం ఆర్డీవో మాట్లాడుతూ కచ్చితంగా మీ సమస్యలను పరిగణలు తీసుకొని అధికారులతో మాట్లాడుతామని గ్రామ సభ నిర్వహించి చెప్తామని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ బాధితులతో పాటు సిపిఐ పార్టీ నియోజకవర్గ కార్యదర్శి కోదండయ్య, 9వ వార్డు కౌన్సిలర్ దేవరాజులు, బాధితులు కృష్ణమూర్తి రామలింగం లక్ష్మీపతి సలీం చంద్రశేఖర్ గంగాధరం దేవరాజులు వెంకటరమణ బాధితులు తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ ఫారెస్ట్ భూములపై సర్వే

విశాలాంధ్ర-చౌడేపల్లి: మండలంలోని మొట్లపల్లి గాజులవారిపల్లి సమీపంలో ఉన్న రెవెన్యూ ఫారెస్ట్ భూములను బుధవారం జాయింట్ కలెక్టర్ విద్యార్థ రి ఎఫ్ ఆర్ వో భవాని జాయింట్ సర్వే లో గల సర్వే రాళ్లను గుర్తించి చిత్తూరు జిల్లా అన్నమయ్య జిల్లా సరిహద్దుల్లో ఉన్న సర్వేరాలను గుర్తించి అక్కడున్న డికెటి భూములపై సమగ్ర విచారణ చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ మాధవి మండల సర్వేయర్ గుణశేఖర్ స్థానిక వీఆర్వోలు రెవెన్యూ సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్మీ లెఫ్టినెంట్ ఆఫీసర్‌గా నియమితులైన గణపతికి సన్మానం

విశాలాంధ్ర-కుప్పం: కుప్పం నియోజకవర్గం కొడతనపల్లి పంచాయతి సాలచింతనపల్లి గ్రామ నివాసి యువకుడు గణపతి భరతమాతకు సేవ చెయ్యడం గొప్ప వరంగా భావించి ఆర్మీ రిక్రూట్మెంట్ ద్వారా నేరుగా రెజిమెంట్ లెఫ్టినెంట్ ఆఫీసర్ గా నియమితులై ట్రైనింగ్ ముగించుకుని వచ్చిన సందర్భంగా వారిని కలిసి అతనితో పాటు వారి తల్లిదండ్రులకు కుప్పం నియోజక వర్గం జనసేన పార్టీ సమన్వయకర్త బీవీ నరేష్, జనసైనికులు సన్మానం చేసారు. ఈ సందర్భంగా ఆర్మీ లెఫ్టినెంట్ ఆఫీసర్ గా నియమితులైన గణపతితో మాట్లాడుతూ కుప్పంలో యువతకు ఆర్మీ రిక్రూట్మెంట్ ట్రైనింగ్ శిక్షణ ఇవ్వాలని కోరుతూ ధన్యవాదాలు తెలియచేయడం జరిగిందని బివి నరేష్ తెలిపారు.

మహాశివరాత్రికి 40 అడుగుల రోడ్డు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: గత ఐదేళ్లు వైసీపీ హయాంలో శ్రీకాళహస్తీశ్వరాలయంలో అనేక అవినీతి, అక్రమాలు, అవకతవకలు జరిగాయి. అంచనాలు లేకుండా, కొటేషన్లు లేకుండా, టెండర్లు లేకుండా రూ.కోట్లు పనులు జరిగి... బిల్లులు కూడా అయిపోయాయి. హుండీ నిధులకు నాయకులు గండి కొట్టారు. అయితే కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత కూడా ఇంజనీరింగ్ పనుల్లో ఏ మాత్రం మార్పులు కనిపించడం లేదు. ఆలయానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం వసతులు కల్పించడంలో ఏ మాత్రం తప్పులేదు. బిక్షాల గాలి గోపురం నుంచి సన్నిధి వీధి మీదుగా టూరిస్ట్ బస్టాండ్ వరకు 40 గల రోడ్డు నిర్మాణం చేయాలని ఆలయ అధికారులు నిర్ణయించారు. అందుకు అంచనాలు తయారు చేశారు. సాంకేతిక పరమైన బిడ్ తెరిచారు. ఫైనాన్స్ బిడ్ తెరవాల్సి ఉంది. రాయల వారి గోపురం వద్ద మట్టి తవ్వకం పనులు ప్రారంభమయ్యాయి. సన్నిధి వీధిలో దేవస్థానం నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్ ను తొలగిస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో ఏర్పాటు చేసిన సీఆర్వో కార్యాలయం కూడా తొలగించనున్నారు. అదేవిధంగా సన్నిధి వీధిలోని ఆర్చి వరకు అనే నిర్మాణాలను తొలగించి రోడ్డు నిర్మాణం చేపట్టనున్నారు. ఎటువంటి ముందు చూపు లేకుండా రూ.కోట్లతో నిర్మాణాలు చేపట్టారు. వాటిని రోడ్డు విస్తరణ పేరుతో ప్రస్తుతం కూల్చి వేస్తున్నారు. మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలకు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా 40 అడుగుల రోడ్డు నిర్మాణం చేపట్టడమే కాకుండా మధ్యలో డివైడర్లను కూడా ఏర్పాటు చేస్తామని ఆలయ ఈఈ మురళీధర్ రెడ్డి తెలిపారు. తాత్కాలిక నిర్మాణాలను కాకుండా శాశ్వత నిర్మాణాలను చేపడితే దేవస్థానం నిధులు వృధా కాకుండా ఉంటాయి.

పరిష్కార దిశలోనే రెవెన్యూ సదస్సు

విశాలాంధ్ర-చౌడేపల్లి: మండలంలోని పెద్ద కొండ మారి సచివాలయ ఆవరణ లో బుధవారం రెవెన్యూ సదస్సును నిర్వహించారు. తక్కువ తక్కువ దరఖాస్తులు పరిష్కార దిశలోని రెవెన్యూ సదస్సు డిప్యూటీ తాసిల్దార్ మాధవి ఆధ్వర్యంలో నిర్వహించారు. భూ సమస్యలపై పరిష్కార మార్గాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమం లో తెలుగుదేశం సీనియర్ నాయకుడు చంద్రమౌళి రాజకీయ నాయకులు రెవెన్యూ సిబ్బంది సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీల అభివృద్ధే ధ్యేయం

విశాలాంధ్ర-వెదురుకుప్పం: గ్రామ పంచాయతీల అభివృద్ధే ధ్యేయంగా పని చెయ్యాలని మండల విస్తరణ అధికారి పురుషోత్తం అన్నారు. బుధవారం మండల పరిషత్ సమావేశపు హాలులో అన్ని ప్రభుత్వ శాఖల సిబ్బంది తో శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేదరికం లేని మెరుగైన జీవనోపాదులు కల్పించాలి. అలాగే నీటి సమృద్ధి, పారిశుద్ధ్యం, ఆరోగ్యకరమైన గ్రామాలు గా తీర్చిదిద్దాలని అన్నారు. స్వయం సమృద్ధి, మౌలిక వసతులు కల్పించి సుపరిపాలన అందించే చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏవో నాగమణి, పంచాయతీ కార్యదర్శులు, ఆరోగ్య సిబ్బంది తదితర శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా ముగిసిన గంగమ్మ జాతర

భక్తులను ఆకట్టుకున్న వేషాలు.. వెయ్యి కళ్లదుత్తలతో మహిళలు

విశాలాంధ్ర-కార్వేటినగరం: కార్వేటినగరం సంస్థానాధీశులు కాలంనాటి నుండి ప్రతి ఏడాది గంగమ్మ జాతరను డిసెంబరులోని కార్తీక మాసంలో ఆనవాయితీ ప్రకారం నిర్వహిస్తారు. జాతర సందర్భంగా అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి అభిషేకాలు నిర్వహించారు. అనంతరం అమ్మవారిని బుధవారం వేకువ జామున 1 గంటలకు బంగారమ్మ ఆలయం వద్ద నుండి నగరంలోని నాలుగు రాళ్లవరకు మేళతాళాలు. ప్రత్యేక వాయిద్యాల నడుమ ఊరేగించారు. ఈసందర్భంగా భక్తులు అమ్మవారికి ఇంటింటా కర్పూర హారతులు పట్టి మొక్కులను తీర్చుకొన్నారు. మహిళలు అమ్మవారివెంట వేలాది సంఖ్యలో వెయ్యి కళ్ల దుత్తలను మోసి మొక్కులను తీర్చుకున్నారు. అలాగే యువత ఆధ్వర్యంలో బండ వేషం, రాక్షసవేషం, గరగాటం, మహాశక్తి వేషకాలతో పలువురుని ఆకట్టుకున్నారు. జాతరను తిలకించడానికి మండలంలో నుండే కాకుండా తమిళనాడు, కర్నాటక రాష్ట్రాల నుండి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి మొక్కులు తీర్చుకున్నారు. జనసందోహంతో వీధులు కళకళ లాడింది. నడి వీధిలో కొలువుదీరిన గంగమ్మ. అలాగే బంగారమ్మ వద్ద భక్తులు మొక్కులను సమర్పించు కున్నారు, సాయంత్రం అమ్మవారిని మేళతాళాలతో బాణా సంచలు పేలుస్తూ నగరం సమీపంలోని కోట చెరువులో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు కె.ప్రసాద్, ఉపాధ్యక్షుడు రంగనాదమొదలి, కార్యదర్శి చంద్రశేఖర్రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు. జాతరకు సంబరాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండ, సీ.ఐ హనుమంతప్ప ఆధ్వర్యంలో ఎస్.ఐలు రాజ్కుమార్, సుమన్, 100 మంది పోలీస్ సిబ్బందితో గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు.

రైతుల భూ సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం: ఎం.తిరుమలరెడ్డి

విశాలాంధ్ర-తిరుపతి రూరల్: రైతుల భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నదని రామచంద్రాపురం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఎం.తిరుమలరెడ్డి అన్నారు. బుధవారం రామచంద్రాపురం మండలంలోని నడవలూరు, కమ్మ కండ్రిగ గ్రామాలలో తహసిల్దార్ కే.వెంకటరమణ ఆధ్వర్యంలో రెవెన్యూ సిబ్బంది రెవెన్యూ సదస్సులను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రత్యేకంగా భూ సమస్యల పరిష్కరించేందుకు నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను ప్రజలు, రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. టీడీపీ సీనియర్ నాయకులు జనార్ధన్ చౌదరి మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు, ఎన్టీఆర్ భరోసా పింఛన్లు ప్రభుత్వం మంజూరు చేస్తుందన్నారు. తహసిల్దార్ కే.వెంకటరమణ మాట్లాడుతూ రెవెన్యూ సదస్సులో ప్రజల నుండి వచ్చిన ప్రతి ఫిర్యాదుకు పరిష్కారం ప్రజలకు భరోసా ఇచ్చారు. నడవలూరు గ్రామంలో పట్టాదారు పాస్ పుస్తకాల కోసం 5 వినతులు, కమ్మ కండ్రిగ గ్రామంలో రెవెన్యూ కు సంబంధించి 8 అర్జీలు వచ్చాయని రెవెన్యూ ఇన్స్పెక్టర్ లక్ష్మీనారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకట ప్రసాద్, మండల సర్వేయర్ రమేష్ బాబు, వీఆర్వోలు శ్రీనివాసులు, నరసింహులు, మల్లికార్జున్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రణాళికాబద్ధంగా పంచాయతీల సుస్థిర అభివృద్ధికి కృషి చేయండి

విశాలాంధ్ర-తిరుపతి రూరల్: దేశానికి పట్టుకొమ్మలైన గ్రామ పంచాయతీలను ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేయడానికి కృషి చేయాలని పంచాయతీ రాజ్ శాఖ తిరుపతి డివిజన్ డిఎల్‌పిఓ సురేష్ నాయుడు అన్నారు. బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం సమావేశపు మందిరంలో సర్పంచ్, సచివాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులకు రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్ ద్వారా రెండు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీలలో సుస్థిర అభివృద్ధి జరగాలంటే ప్రణాళికలు చాలా అవసరం అన్నారు. గ్రామాలలో పారిశుద్ధ్యం, తాగునీరు, పరిసరాల పరిశుభ్రతలపై సర్పంచులు పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఎంపీడీవో ఇందిరా మాట్లాడుతూ గ్రామ పంచాయతీలలో నిధులు దుర్వినియోగం కాకుండా గ్రామ సభలు ఏర్పాటు చేసి అభివృద్ధి పనులను గుర్తించి, పనులు చేపట్టాలన్నారు. గ్రామాలలో అంటువ్యాధులు, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తగా పారిశుద్ధ్య పనులు చేపట్టి, ఫాగింగ్, తాగునీటి క్లోరినేషన్, మురికి నీటి గుంతల్లో మలాథిన్, బ్లీచింగ్ పిచికారి చేయాలన్నారు. ఇంచార్జ్ ఈవోపీఆర్డీ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ పంచాయతీల ఆదాయ వనరుల పెంపొందించుకోవడం కోసం ఇంటి పన్నులు, కొళాయి పన్నులు వసూలు చేసి పంచాయతీ ఖాతాకు జమ చేయాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుంచి పంచాయతీలకు విడుదలైన నిధులను పంచాయతీ తీర్మానంతోనే చేపడుతున్న పనులకు ఖర్చు చేయాలన్నారు. గ్రామాలలో త్రాగునీటి పైప్లైన్ లో లీకేజీలను అరికట్టేందుకు మొదట ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఉపాధి హామీ ఎపిఓ అంశవేణి మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం (నరేగా) నిధులతో సిసి రోడ్లు, మురికినీటి కాలువల నిర్మాణం, భూగర్భ జలాలు నీటిమట్టం పొందుతున్న కోసం నీటి కుంటలు, ఫారం పాంట్స్, కుంటల పూడికతీయ పనులను చేపట్టి కూలీలందరికీ పని కల్పించాలన్నారు. కమ్మపల్లి పి.హెచ్.సి వైద్యులు డాక్టర్ జావిద్ కుమార్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల గ్రామాలలో ప్రజలు అప్రమత్తం చేసి కాచిన గోరెచ్చని నీరును తాగేటట్లు చూడాలన్నారు. పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత శుభ్రత తోనే సంపూర్ణం ఆరోగ్యం సాధించవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి మార్కండేయ నాయుడు, వెలుగు ఏపిఎం గురుమూర్తి, ఆర్డబ్ల్యూఎస్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పవన్ రాజు, పంచాయతీరాజ్ ఏఈ రవికుమార్, పంచాయతీ కార్యదర్శులు సురేష్, అల్లెబ్బ, సంజీవరెడ్డి, రజిని, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పుత్తూరు గొల్లపల్లి సర్పంచ్ దేవేంద్రను పరామర్శించిన మాజీ మంత్రి ఆర్.కె.రోజా

విశాలాంధ్ర-పుత్తూరు: పుత్తూరు రూరల్ మండలం గొల్లపల్లి గ్రామం నందు సర్పంచ్ దేవేందర్ రెడ్డి అమ్మగారైన పెద్ద నారాయణమ్మ ఇటీవల మృతి చెందిన సందర్భంగా ఈరోజు బుధవారం స్వగృహానికి వెళ్లి చిత్రపటానికి పుష్పాలు చెల్లి నివాళులర్పించారు. ఆమే కుటుంబ సభ్యులు దేవేంద్ర రెడ్డిలను పరామర్శించిన మాజీ మంత్రి రోజా ఈ కార్యక్రమంలో మండల వైఎస్ఆర్సీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

జిల్లాలో రెవెన్యూ సదస్సులకు 699 అర్జీలు

జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్

విశాలాంధ్ర-తిరుపతి కలెక్టరేట్: గ్రామ, మండల స్థాయిలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం డిసెంబర్ 6 నుండి ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులకు సంబంధించి బుధవారం తిరుపతి జిల్లాలో నిర్వహించిన గ్రామ రెవెన్యూ సదస్సులో రెవెన్యూ, భూ సమస్యలను సులభతరంగా పరిష్కరించుకోవడానికి అనువైన వేదిక రెవెన్యూ సదస్సులు అని ఈ వేదికను మండల గ్రామ స్థాయిలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రెవెన్యూ సమస్యల పరిష్కారం కొరకు జిల్లావ్యాప్తంగా నేడు 47 గ్రామ సభలను నిర్వహించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో నేడు జరిగిన రెవెన్యూ సదస్సులో శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి శ్రీకాళహస్తి మండలం, ముచ్చివోలు గ్రామ రెవెన్యూ సదస్సులో పాల్గొని మారుమూల ఉన్న ప్రాంత వాసులకు రెవెన్యూ సదస్సులు ఒక గొప్ప సువర్ణవకాశమని ఈ రెవెన్యూ సదస్సుల ద్వారా భూమి, రెవెన్యూ సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. స్థానిక ప్రజా ప్రతినిధులు, మండల రెవెన్యూ, సచివాలయ మరియు సంబంధిత అధికారులు పాల్గొని విజయవంతంగా రెవెన్యూ సదస్సుల ద్వారా వచ్చిన వివిధ సమస్యలతో కూడిన దరఖాస్తులు అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి చిన్న చిన్న సమస్యలు ఉన్న వాటిని అక్కడికక్కడే పరిష్కరించారన్నారు.

తిరుపతి జిల్లాలో మొదటి రోజు నుండి నేటి వరకు జిల్లావ్యాప్తంగా 8003 అర్జీలు అందాయని నేడు రెవెన్యూ సదస్సుల ద్వారా 699 అర్జీలు వచ్చాయని అందులో హౌస్ సైట్స్ పై - 55, అసైన్మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ల్యాండ్ పై -53, క్యాస్ట్ వెరిఫికేషన్ - 15, రీ సర్వే పై -36, ల్యాండ్ గ్రాబింగ్ పై -2, ఆర్ ఓ ఆర్ పై - 370, ఇతర విషయాలకు సంబంధించి 148 వచ్చాయని తెలిపారు. బుధవారం వచ్చిన అర్జీలలో 15 అర్జీల సమస్యలను అప్పటికప్పుడే పరిష్కరించడం జరిగిందని మిగిలిన అర్జీల సమస్యలను కాల పరిమితి లోపల సంబంధిత అధికారులు పరిష్కరిస్తారని జిల్లా కలెక్టర్ తెలిపారు.

బాల కార్మికులకు వెట్టిచాకిరి నుండి విముక్తి

విశాలాంధ్ర-వాకాడు: మండలంలోని వాకాడు గొల్లపాలెం, ముట్టింబాక గ్రామాలలో బాల కార్మికుల చేత వెట్టిచాకరి చేయించుకుంటూ తమ బిడ్డలను తమ దగ్గరకు పంపించడం లేదని ఓ గిరిజన మహిళ విశాలాంధ్ర విలేకరిని సంప్రదించడంతో బుధవారం 'విశాలాంధ్ర' పత్రికలో ప్రచురించిన 'నా బిడ్డలను నాకు అప్పగించండి' అన్న కథనానికి స్పందించిన గిరిజన నాయకులు ఆల్ ఇండియా యునైటెడ్ ఫోరం ఎస్టీ రింగ్ స్టేట్ ప్రెసిడెంట్ మాకాని వెంకటేశ్వర్లు, గిరిజనుల సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ శేఖర్ చొరవతో బాల కార్మికులకు విముక్తి కలిగించి ఐసిడిఎస్ నెల్లూరు వారు అప్పగించడం జరిగిందని నిందితులపై చైల్డ్ లేబర్ యాక్ట్ ప్రకారం కేసు నమోదు చేయించి ఇలాంటి సంఘటనలు పునరావతం కాకుండా చూసుకోవాలని ఎస్పై కి తెలిపినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు జిల్లా ఉపాధ్యక్షులు ఏలూరు బుజ్జి,ఐసిడిఎస్ అధికారులు ఉన్నారు.

స్థానికీకరణ సుస్థిర అభివృద్ధి లక్ష్యాలపై శిక్షణ

విశాలాంధ్ర-పెద్దపంజాణి: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గ్రామపంచాయతీ సర్పంచులకు, కార్యదర్శులకు, సచివాలయ సిబ్బందికి ఆర్‌జిఎస్ఏ కార్యాచరణ ప్రణాళిక, తానికీకరణ సుస్థిర అభివృద్ధి లక్ష్యాలపై రెండు రోజుల శిక్షణ బుధవారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఈవోపీఆర్డీ శారదా దేవి మాట్లాడుతూ గ్రామ పంచాయతీలో 2030 సంవత్సరములోపు మౌలిక సదుపాయాల రూపకల్పనకు 9 రకాల అంశాలపై శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. పేదరికం లేని మరియు మెరుగైన జీవనోపాదుల గ్రామం, ఆరోగ్యకరమైన గ్రామం, పిల్లల స్నేహ పూర్వక గ్రామం, నీటి సమృద్ధి కలిగిన గ్రామం, పరిశుభ్రమైన మరియు హరిత గ్రామం, స్వయం సమృద్ధితో మౌలిక సదుపాయాలు గల గ్రామం, సామాజిక న్యాయం మరియు సామాజికంగా భద్రత కలిగిన గ్రామం, సుపరిపాలన కలిగిన గ్రామం, మహిళా స్నేహపూర్వక గ్రామం తదితర లక్ష్యాలే ధ్యేయంగా గ్రామపంచాయతీలో అభివృద్ధి సాధనకు కృషి చేయడానికి తీసుకోవలసిన చర్యలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఏఈ శ్రీనివాసులు, ఐసిడిఎస్ సూపర్వైజర్ శారద, ఏపిఎం మీరాబాయి, సిహెచ్ఓ కరుణాకర్, పలువురు సర్పంచులు, కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వెలగని వీధి దీపాలు- అంధాకారంలో రాచర్ల మిట్ట హరిజనవాడ

విశాలాంధ్ర-వరదయ్యపాలెం: తిరుపతి జిల్లా వరదయ్యపాలెం మండలం రాచర్ల మిట్ట హరిజనవాడలో గత రెండు నెలలుగా వీధి దీపాలు లేక గ్రామస్తులు ఇబ్బంది పడుతున్నారు. ఎన్ని సార్లు ప్రభుత్వ అధికారులు గాని సర్పంచ్ గాని చెప్పిన చూసి చూడన ట్టుగా వ్యవహరిస్తున్నారు. గత ముందు నెలలోనే తుఫాన్ నేపథ్యంలో రోడ్లమీదకి ఎన్నో విషపూరితమైన పాములు, తేళ్లు, రావడంతో గ్రామస్తులు, పిల్లలు భయాం దోళనకు గురవుతున్నారు. ఇంకనైనా ఉన్నత అధికారులు అందాకారంలో ఉన్న గ్రామాన్ని వెలుగునిచ్చి భయం ఆందోళన నుంచి ధైర్యంగా ఉండేటట్లుగా గ్రామస్తులు కోరుతున్నారు.

బాలాజీ కుటుంబానికి ఆర్.కె.రోజా పరామర్శ

విశాలాంధ్ర-పుత్తూరు: పుత్తూరు రూరల్ మండలం తడుకు పంచాయతీ గ్రామం నందు ఎక్స్ -సర్పంచ్ మరియు వైఎస్ఆర్సిపి పార్టీ సీనియర్ నాయకులు బాలాజీ ఇటీవల కాలంలో అనారోగ్యంతో ఆకస్మికంగా మృతి చెందిన సందర్భంగా బుధవారం స్వగృహానికి వెళ్లి చిత్రపటానికి పుష్పాలు చెల్లి నివాళు లర్పించారు. బాలాజీ కుటుంబ సభ్యులను మాజీ మంత్రి రోజా పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల వైఎస్ఆర్సీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

అభ్యుదయ సాహిత్యానికి దక్కిన గౌరవం

విశాలాంధ్ర-తిరుపతి: 2024 సంవత్సరానికి సంబంధించి కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు ప్రకటనలో తెలుగు విభాగంలో అభ్యుదయ రచయితల సంఘం జాతీయ అధ్యక్షులు పెనుగొండ లక్ష్మీనారాయణకు ప్రకటించడం పట్ల ఆంధ్రప్రదేశ్ అభ్యుదయ రచయితల సంఘం రాష్ట్ర నాయకులు సాకం నాగరాజ, తిరుపతి జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యువశ్రీ మురళి, డాక్టర్ నెమిలేటి కిట్టన్న, కథా రచయిత పేరూరు బాలసుబ్రమణ్యం లు బుధవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. పురస్కారం పొందిన పెనుగొండ లక్ష్మీనారాయణ అభ్యుదయ సాహిత్య వ్యాస సంపుటి 'దీపిక' వర్తమాన సాహిత్య రంగానికీ, నవ సమాజ నిర్మాణానికీ దిశానిర్దేశమని,ముఖ్యంగా నేటి యువతరానికి చైతన్య దీప్తి అంటూ కొనియాడారు.

భూ సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యం

-ఎమ్మెల్యే బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: భూ సమస్యల పరిష్కారమే రెవిన్యూ సదస్సుల ప్రధాన లక్ష్యమని శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి చెప్పారు. శ్రీకాళహస్తి మండలం ముచ్చివోలులో బుధవారం రెవిన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి హాజరయ్యారు. ప్రజల నుంచి ఆయన ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సమస్యలు వీలైనంత త్వరగా పరిష్కరించాలని అధికారులను ఆయన ఆదేశించారు. అనంతరం శాసనసభ్యులు బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో దీర్ఘకాలికంగా నెలకొన్న భూ సమస్యలు పరిష్కరించాలనే ప్రధాన ఆశయంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రెవిన్యూ సదస్సులు నిర్వహించాలని నిర్ణయించారన్నారు. ఈ సదస్సుల్లో అనేక సమస్యలు పరిష్కారం అవుతున్నట్లు కూడా ఆయన చెప్పారు. రెవిన్యూ సదస్సులతో కూటమి ప్రభుత్వం ప్రజల వద్దకే పాలన తీసుకెళ్తోందన్నారు. ప్రజలు ఈ అవకాశం వినియోగించుకోవాలని ఆయన సూచించారు. వైసీపీ హయాంలో ఎక్కడ చూసినా భూ కుంభకోణాలు జరిగాయన్నారు. తమ ప్రభుత్వం వచ్చిన భూ ఆక్రమణలపై విచారణ జరిపి అసలైన భూ యజమానులకు న్యాయం చేస్తున్నామని ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి చెప్పారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు లక్ష్మీనారాయణ, టీడీపీ నేతలు తాటిపర్తి ఈశ్వర్ రెడ్డి, చెలికం పాపిరెడ్డి, రంగినేని చెంచయ్యనాయుడు, కామేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

వరద నష్టం పరిశీలించిన ఎంపీడీవో

విశాలాంధ్ర-బుచ్చినాయుడు కండ్రిగ: ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మండల పరిస్థితులపై క్షేత్రస్థాయిలో పరిశీలించి జిల్లా అధికారులకు నివేదికలు అందిస్తామంటూ ఎంపీడీవో త్రివిక్రమ రావు తెలిపారు. మండలంలో ఆర్ అనంతపురం గ్రామం లోని పంట పొలాలకు వెళ్లే రోడ్డు నీటి ప్రవాహానికి ధ్వంసం అయిపోవడంతో బుధవారం క్షేత్రస్థాయిలో రైతులతో కలిసి ఎంపీడీవో పరిశీలించారు. దీనిపై ఆయన మాట్లాడుతూ ఎడతెరిపి లేకుండా కురుసిన వర్షాలు వలన నీటి ప్రవాహ ఉధృతికి పంట పొలాలకు వెళ్లే దారులు బాగా ధ్వంసమయ్యాయి. రైతులు పొలాలకు వెళ్లాలంటే ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇలాంటి పరిస్థితులను అధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు. లోతట్టు ప్రాంతంలోని పంట పొలాలను, తెగిపోయిన రోడ్డు మరమ్మతులను చేపట్టడానికి జరిగిన నష్టాన్ని వివరించుటకు నివేదికలు తయారు చేస్తామన్నారు. రైతులకు ఉపయోగపడే విధంగా చర్యలు చేపడతామన్నారు. ఈయన వెంట మాజీ సర్పంచ్ సుబ్రహ్మణ్యం, రైతులు పాల్గొన్నారు.

ఆంగ్ల సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-వాకాడు: మండల పరిధిలోని బాలిరెడ్డిపాళెం గ్రామంలో వెలసి ఉన్న శ్రీ పట్టాభిరామాలయంలో 2025 ఆంగ్ల సంవత్సర క్యాలెండర్‌ను ఆలయ ధర్మకర్త మాజీ సొసైటీ చైర్మన్ కొడవలూరు దామోదరరెడ్డి, శ్రీరామసేన అధ్యక్ష, కోశాధికారులు కొడవలూరు హరీష్ రెడ్డి, పంట్రంగం మస్తాన్‌లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కొడవలూరు దామోదరరెడ్డి మాట్లాడుతూ చెన్నైలో స్థిరపడిన బాలిరెడ్డిపాళెం వాస్తవ్యుడు పొక్కాళి సతీష్ కుమార్ నేతృత్వంలో దాతల సహకారంతో గత పది సంవత్సరాలుగా క్యాలెండర్‌ను ముద్రిస్తున్నారని ఈ సందర్భంగా దాతలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఆలయంలో జరిగిన విశేష సందర్భాలలోని స్వామి వారి చిత్రాలతో క్యాలెండర్‌ను ముద్రించారన్నారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు దీవి అనంతాచార్యులు, దువ్వూరు మనోహర్ రెడ్డి, పెల్లేటి శ్రీనివాసులు రెడ్డి, ముత్తుకూరు మోహన్, తుమ్మ రాజేష్, పోలిపాటి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బద్దెల సురేష్ రాయల్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-తిరుమల కల్చరల్: తిరుమల ఎస్వి షాపింగ్ కాంప్లెక్స్ మాజీ ప్రెసిడెంట్ బద్దెల సురేష్ రాయల్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. సతీష్ రాయల్ ఆధ్వర్యంలో పలు అన్నదాన కార్యక్రమాలు జరిగాయి సతీష్ రాయల్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మా అన్న జన్మదిన సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు అన్నదాన కార్యక్రమాలు చేస్తూ వస్తున్నాము ఆయనకు ఆయురారోగ్యాలతో ఉండాలని మనస్ఫూర్తిగా దేవదేవుని వేడుకుంటూ మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని తెలిపారు.

టేబుల్ టెన్నిస్‌లో ముచ్చివోలు విద్యార్థిని ప్రతిభ

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: నంద్యాలలో ఇటీవల జరిగిన అండర్ -14 స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ టేబుల్ టెన్నిస్ పోటీల్లో శ్రీకాళహస్తి మండలం ముచ్చివోలు ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న వి.మేఘన దీప్తి విశేష ప్రతిభ కనబరిచింది. ఈ విద్యార్థినిని బుధవారం పాఠశాల ఉపాధ్యాయ బృందం సన్మానించడంతో పాటు అభినందించారు. దీప్తి మేఘన భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని వారు కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

టిడిపి సభ్యత్వ నమోదులో 20 స్థానంలో సయ్యద్ సుహేల్ భాష

విశాలాంధ్ర-పుంగనూరు: రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న టిడిపి సభ్యత్వ నమోదు లో పుంగనూరు పట్టణానికి చెందిన సామాజికవేత్త మైనార్టీ యువ నాయకులు పట్టణ ఫైవ్ మాన్ కమిటీ సభ్యులు సయ్యద్ సుహేల్ భాష 4వేల సభ్యత్వాలు చేసి 20వ స్థానంలో నిలవడం జరిగింది అందులో భాగంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆయనను అభినందిస్తూ వాయిస్ మెసేజ్ పంపడం జరిగింది. దీనిపై పార్టీ నాయకులు కార్యకర్తలు నియోజకవర్గ ఇన్చార్జి చల్లా రామచంద్రారెడ్డి ఆయనను అభినందించారు. ఈ సందర్భంగా సయ్యద్ సుహేల్ భాష మాట్లాడుతూ సభ్యత్వ నమోదులో పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు తనను అభినందించడం చాలా సంతోషంగా ఉందన్నారు పెద్ద మొత్తంలో పార్టీ సభ్యత్వాలు చేయడానికి కృషి చేస్తానన్నారు ఇదే రీతిలో పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తానని ఆయన తెలిపారు.

రెవెన్యూ సమస్యలను వెంటనే పరిష్కరిస్తాం

టిడిపి సీనియర్ నేత పేరం ధనుంజయ నాయుడు

విశాలాంధ్ర- ఏర్పేడు: ప్రజలకు సంబంధించి కట్టుబద్ధమైన ఎలాంటి రెవెన్యూ సమస్య నైనా పరిష్కరిస్తామని ఏర్పేడు మండలం తెలుగుదేశం సీనియర్ నాయకులు మరియు మాజీ జెడ్పిటిసి పేరం ధనుంజయ నాయుడు అన్నారు. బుధవారం మునలిపేడు లో జరిగినటువంటి రెవెన్యూ సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రెవెన్యూ సదస్సులను జరుపుతున్నామన్నారు. గత వైసిపి ప్రభుత్వం రెవెన్యూ సమస్యలను పూర్తిగా విస్మరించి పలుచోట్ల భూకబ్జాలు పాల్పడి ప్రజలకు తీవ్ర నష్టం చేసిందని తెలిపారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి ఈ రెవెన్యూ సదస్సులను ఏర్పాటు చేశామన్నారు. ప్రతి ఒక్కరూ తమ సమస్యను రెవెన్యూ సదస్సులో తెలియపరచి పరిష్కరించుకోవాలన్నారు. మండలంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఉన్నా నా దృష్టికి తీసుకొచ్చి నేను కాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డితో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఏర్పేడు తాసిల్దార్ భార్గవి, టిడిపి నాయకులు మనోహర్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

ఆయాలకు వాచ్‌మెన్‌లకు

పెండింగ్ జీతాలు చెల్లించాలి

ఏఐటీయుసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్యా

విశాలాంధ్ర - పుత్తూరు : నగరి మండలంలో ప్రభుత్వ పాఠశాల ఆయ మ్మల వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి అనుబంధం) సంఘం ఆధ్వర్యంలో స్థానిక ఎంఈఓ కార్యాలయం ఎదుట మండల అధ్యక్షురాలు లక్ష్మీ అధ్యక్షతన ధర్నా జరిగింది. ఈ ధర్నా కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న ఆయమ్మలకు (స్వీపర్లకు) స్కూల్ వాచ్మెన్లకు 5 నెలల జీతాలు ప్రభుత్వం వెంటనే విడుదల చేసి వారి కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. 5 నెలల జీతాలు చెల్లించకపోవడంతో ఆయమ్మల కుటుంబాలు పోషణ భారంగా మరుతూ అనేక ఇబ్బందులకు గురవుతున్నరని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న ప్రభుత్వం జోక్యం చేసుకుని ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న ఆయమ్మ లకు 5 నెలల జీతాలు వెంటనే మంజూరు చేసి వారి కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎంఈఓ వినతిపత్రం ఇవ్వడం ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ మీ సమస్యలను పై అధికారులు దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నగిరి మండలం స్కూలు ఆయమ్మ మండల అధ్యక్ష కార్యదర్శులు లక్ష్మి నాగభూషణం కళా సరస్వతి తులసి మంజుల కవిత సాంబశివం సీతా, దేవికి శకుంతల పార్వతి అమ్ములు షణ్ముగంతోపాటు ఆయమ్మలు తదితరులు పాల్గొన్నారు.

టీటీడీ స్థానిక ఆలయాల్లో

పెద్దజీయర్ స్వామిజీకి పెద్దమర్యాద

విశాలాంధ్ర-తిరుపతి: శ్రీ పెరియ కోయిల్ కేల్వియప్పన్ శ్రీ శఠగోప రామానుజ పెద్దజీయర్‌స్వామివారికి బుధవారం టీటీడీ స్థానిక ఆలయాల్లో పెద్దమర్యాదలు జరిగాయి. తిరుపతిలోని శ్రీ గోవిందరాజ స్వామివారి ఆలయంలో స్వామీజీకి టీటీడీ జెఈవో వీరబ్రహ్మం, ఎఫ్ఏ - సీఏఓ బాలాజీ ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికి స్వామివారి దర్శనం చేయించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అదేవిధంగా శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయం, శ్రీ కోదండరామస్వామివారి ఆలయాలకు విచ్చేసిన స్వామీజీ సాంప్రదాయం ప్రకారం దర్శించుకున్నారు. విశిష్టాద్వైత సిద్ధాంతాన్ని ప్రతిపాదించిన భగవద్ రామానుజాచార్యుల కాలంలో తిరుమలలో పెద్దజీయర్ మఠం ఏర్పాటైంది. శ్రీవారి ఆలయం, ఇతర అనుబంధ ఆలయాలలో వైఖానస ఆగమం ప్రకారం శ్రీ రామానుజాచార్యులు ప్రవేశపెట్టిన కైంకర్యాలు, క్రతువులు ఇప్పటికీ కొనసాగుతున్నాయి. శ్రీ రామానుజాచార్యుల పరంపరలో వస్తున్న జీయర్ స్వాములు తిరుమల శ్రీవారి ఆలయంతో పాటు అనుబంధ ఆలయాలలో కైంకర్యాలు, సేవలు, ఉత్సవాలను పర్యవేక్షిస్తున్నారు. ఈ కార్యక్రమాల్లో డిప్యూటీ ఈవోలు గోవిందరాజన్, శాంతి, నాగరత్నం, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా బొమ్మన శ్రీధర్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర- తడ: రాష్ట్ర మత్స్య కార నాయకుడు తడ మండల వాటం బేడు గ్రామ వాస్తవ్యులు ప్రముఖ తెలుగుదేశం పార్టీ మత్స్యకార నాయకుడు బొమ్మన శ్రీధర్ 46 వ పుట్టిన రోజు వేడుకలు బుధవారం తడ మండల పరిధిలోని వాటంబేడు గ్రామం లో ఘనంగా జరిగింది. బొమ్మన శ్రీధర్ పుట్టిన రోజు సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు,మత్స్యకార నాయకుల సమక్షంలో బొమ్మన స్వగ్రామం లో భారీ కేక్ కట్ చేసి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. పలువురు ప్రముఖులు బొమ్మన శ్రీధర్ కు పుట్టిన రోజు శ్శుభాకాంక్షలు తెలియజేసారు. వాటంబేడు మాజీ సర్పంచ్ బొమ్మన ఏకాంబరం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లోమాజీ సహకార సంఘం అధ్యక్షులు జయపాల్, భాస్కర్, దేశప్పన్, మణి, మునుస్వామి,చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

పోలేరమ్మ సేవలో పర్యావరణ కార్పోరేషన్ చైర్మన్

విశాలాంధ్ర - వెంకటగిరి : వెంకటగిరి గ్రామశక్తి పోలేరమ్మ తల్లిని శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణతో కలిసి ఆంధ్రప్రదేశ్ పర్యావరణ కార్పొరేషన్ చైర్మన్ పోలంరెడ్డి దినేష్ రెడ్డిలు బుధవారం దర్శించుకున్నారు.

కామ్రేడ్ అయ్యల రాజు సతీమణి

సీతమ్మ మృతికి ఘన నివాళి

విశాలాంధ్ర -పుంగనూరు: నియోజవర్గంలో చేపట్టినఉద్యమాలతో పేద బడుగు బలహీన వర్గాలకు కాలనీలు ఏర్పాటు కావడంతోపాటు అనేక ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేసిన మహనీయులైన స్వర్గీయ కామ్రేడ్ అయ్యల రాజు సతీమణి సీతమ్మ పుంగనూరు లో గల ఎల్ఐసి కాలనీలోని వారి నివాసం నందు బుధవారం తుది శ్వాస వదిలారు ఆమె భౌతిక కాయానికి సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జనార్దన పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కామ్రేడ్ అయ్యల రాజు వెంట నడుస్తూ సీపీఐ ఉద్యమానికి పరోక్షంగా ఎంతో సహకారం తోడ్పాటు ఇచ్చారన్నారు ఆమె మృతి పట్ల సిపిఐ ప్రగాఢ సంతాపం తెలియజేస్తున్నామన్నారు అలాగే వారి కుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్తం చేస్తున్నామన్నారు.

సమస్యలు పరిష్కారం చేసుకోండి :తహసిల్దార్

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ : భూ సమస్యలతో ఇబ్బంది పడుతున్న ప్రజలు పరిష్కారం చేసుకోవాలని తహసిల్దార్ సుబ్రహ్మణ్యం తెలిపారు మండలంలోని వి ఎస్ పురం గ్రామం లో బుధవారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఇందులో భాగంగా తాసిల్దార్ మాట్లాడుతూ వి ఎస్ పురం గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న భూ సమస్యలు ఏవైనా ఎడల పరిష్కారానికి సమయం ఇదేనన్నారు. ఫ్రీ హోల్డ్, 22ఏ కాలంలో భూములు, అసైన్ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ మించల.నల్లయ్య, వీఆర్వో ఈశ్వరయ్య, గ్రామ సర్పంచ్ భర్త, మణి నాయుడు, గ్రామస్తులు, సచివాలయం, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

బీసీ హాస్టల్ గాలికి వదిలేసిన వార్డెన్

విశాలాంధ్ర- వరదయ్యపాలెం : తిరుపతి జిల్లా, సత్యవేడు నియోజకవర్గం వరదయ్యపాలెం లోని బీసీ హాస్టల్ పేరుకే మాత్రమే ఓపెన్ గా ఉంది. విద్యార్థులు జాడ కనబడట్లేదు అసలు హాస్టల్లో విద్యార్థులు ఉన్నట్టా లేనట్టా సర్వత్రా విమర్శలకు దారి తీస్తుంది. హాస్టల్లో ఖాళీ పెట్లు మాత్రమే ఉన్నాయి, విద్యార్థులు ఉన్న జాడ ఏమాత్రం కనిపించట్లేదు. పోనీ వాచ్ మెన్ అయినా ఉన్నాడంటే అతను కనిపించట్లేదు, వార్డెన్ జాడ కనిపించట్లేదు. దీనిపై విద్యాశాఖ అధికారులు చర్య తీసుకుని బీసీ విద్యార్థులకు న్యాయం చేయవలసిందిగా మండలంలోని బీసీ ప్రజానీకం కోరుకుంటున్నారు.

భౌతిక కాయానికి ఎమ్మెల్యే ఘన నివాళి

విశాలాంధ్ర- వరదయ్య పాలెం : తెలుగుదేశం పార్టీ నాయకుడు కస్తూరయ్య భౌతిక కాయానికి ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం నివాళి అర్పించారు. కాస్తూరయ్య మంగళవారం అనారోగ్యంతో మరణించారు. సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే బుధవారం ఉదయం వరదయ్య పాలెం మండలంలోని మృతుని స్వగ్రామమైన కదూరు హరిజనవాడకు చేరుకొని కస్తూరయ్య భౌతిక కాయానికి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి, పార్టీ, ప్రభుత్వం మృతుని కుటుంబానికి అండగా ఉంటుందని ఎమ్మెల్యే బరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

భారీగా మొబైల్ ఫోన్లు రికవరి

- సత్ఫలితాలిస్తున్న మొబైల్ హంట్ యాప్ -435ఫోన్లు స్వాధీనం, బాధితులకు అందజేత

విశాలాంధ్ర- తిరుపతి కార్పొరేషన్: పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను తిరుపతి జిల్లా పోలీసులు రికవరీ చేసి బాధితులకు అందజేశారు. మొబైల్ హంట్ యాప్ ద్వారా 435మొబైల్ ఫోన్లను రికవరీ చేశారు. వాటిని బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పి సుబ్బారాయుడు చేతుల మీదుగా బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ సెల్ ఫోను పోగొట్టుకున్న వారి కోసం ద్వారా తిరుపతి జిల్లా పోలీసులు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మొబైల్ హంట్ (వాట్స్ అప్ -9490617873)సేవలు సత్ఫలితాలి స్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా గతంలో 11 విడతలలో 3840 సెల్ ఫోన్ లను రికవరీ చేయగా తాజాగా 12వ విడతలో 87 లక్షల రూపాయల విలువగల 435 మొబైల్ ఫోన్లు రికవరీ చేసినట్లు వెల్లడించారు. రికవరీలో చురుగ్గా వ్యవహరించిన పోలీస్ సిబ్బందిని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పి వెంకటరావు, సైబర్ ల్యాబ్ సిఐ వినోద్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

నారా భువనేశ్వరి

కుప్పం పర్యటన విజయవంతం చేయండి:టిడిపి

విశాలాంధ్ర - రామకుప్పం : రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి సతీమణి ఎన్టీఆర్ ట్రస్ట్ ఛైర్పర్సన్ నారా భువనేశ్వరి కుప్పం పర్యటన ను విజయవంతం చేయాలని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఆనంద రెడ్డి మరియు ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మునస్వామి లు కోరారు ఈ సందర్భంగా మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో వారు మాట్లాడుతూ ఈ నెల 21న రామకుప్పం మండల పరిధిలోని గాంధీనగర్ గ్రామానికి విచ్చేయనున్న నారా భువనేశ్వరి పర్యటన ను ప్రతి ఒక్కరూ పాల్గొని ఆమె పర్యటన ను విజయవంతం చేయాలని గాంధీనగర్ కు 10:30 కు చేరుకోను న్నారని అదేవిధంగా స్థానిక మహిళలతో ముఖాముఖి మాట్లాడు తారని అనంతరం మధ్యాహ్నం శాంతిపురం మండలానికి బయలు దేరి వెళ్తారని తెలిపారు కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షుడు ఆంజనేయ రెడ్డి , సీతాపతి, చిన్నికృష్ణ, చలపతి, మహమ్మద్ రఫీ, ఆదిల్ బాషా, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

"మునగ వంక చెరువు" అధ్యక్షుడిగా మణి

విశాలాంధ్ర- చిత్తూరు: మునిరెడ్డి కండ్రిగ "మునగ వంక చెరువు" అధ్యక్షుడిగా మణి ఎన్నికయ్యారు. "మునగ వంక చెరువు అధ్యక్షుడిగా" నియమించిన ప్రభుత్వ విప్ గంగాధర నెల్లూరు ఎమ్మెల్యే వి.ఎం థామస్కి జీవితాంతం రుణపడి ఉంటానని ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసినారు. కొన్ని సంవత్సరాల తరువాత తర్వాత వెనుక బడిన వర్గానికి చెందిన వ్యక్తికి అవకాశం ఇవ్వడం ఇదే మొదటిసారి. మణినేత ఎంపిక పట్ల సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు సిద్దిరాజు' మాజీ మండల కార్యదర్శి ఆర్మే బీబీపేట హేమంత్ రెడ్డి కేశవ కుప్పం మాజీ సర్పంచ్ గోపాల రాజు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు లక్ష్మణ రాజు మురళి రాజు శీను హర్షం వ్యక్తం చేశారు. సహకరించిన గంగాధర నెల్లూరు తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులకి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

రాయలసీమ మాల మహా గర్జన

సన్నాహక సమావేశం

విశాలాంధ్ర-తిరుపతి రూరల్ : రాయలసీమ మాల మహా గర్జన సన్నాహక సమావేశము స్థానిక గ్రాండ్ హోటల్ నందు మాలల జేపీసీ ఆధ్వర్యంలో జరిగినది. ఈ కార్యక్రమానికి రాయలసీమ లోని చిత్తూరు, తిరుపతి ,అనంతపురం, కర్నూలు, కడప, అన్నమయ్య జిల్లాల దళిత నాయకులు విచ్చేశారు. ఈ కార్యక్రమానికి ఎలమంచిలి ప్రవీణ్ అధ్యక్షత వహించారు. దళిత నాయకులు పి ప్రభాకర్ మాట్లాడుతూ మాలలు అందరూ ఒక వేదిక పైకి వచ్చి వారి గర్జనని వినిపించాలని కోరారు. దళిత నాయకులు ఎం మధు మాట్లాడుతూ తిరుపతి వేదికగా రెండు నెలల్లో జరగబోయే ఈ కార్యక్రమంలో దళిత నాయకులు యమల సుదర్శన్, ఏ అజయ్, కుమార్ జి ధన శేఖర్, గోపీ, చిరంజీవి, స్వర్ణ వెంకయ్య, వివిధ జిల్లాల రాయలసీమ మాల మహా గర్జనలో సత్తా చాటాలన్నారు.వార్డు మెంబర్లు సర్పంచులు ఎంపీటీసీ జడ్పిటిసి లో మాజీ సర్పంచ్ లు మరియు దళిత నాయకులు యువజన సంఘాల నాయకులు యూనివర్సిటీ స్కాలర్స్ పాల్గొన్నారు.

కలంకారీ అభివృద్ధికి సహకరించండి

-డాక్టర్ గుమ్మడిపూడి దశరథాచారి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: కలంకారీ అభివృద్ధికి సహకరిం చాలని తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, ప్రముఖ కలంకారీ, కొయ్య బొమ్మల కళాకారుడు డాక్టర్ గుమ్మడిపూడి దశరథాచారి విజ్ఞప్తి చేశారు. భారత పౌర విమానయాన శాఖ మంత్రి కింజారపు రామ మోహన్ నాయుడు జన్మదినం పురస్కరించుకుని బుధవారం న్యూఢిల్లీలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ గుమ్మడిపూడి దశరథాచారి కలంకారీ వినాయక ప్రతిమ బహూకరించారు. అదేవిధంగా కలంకారీ కండువాతో సత్కరించి రామమోహన్ నాయుడుకు జన్మదిన శు భాకాంక్షలు తెలియచేశారు. విమానాశ్రయ దుకాణ సముదాయాల్లో భారత హస్తకళలు, చేనేత, ఖాదీ, గ్రామీణ పరిశ్రమల ఉత్పత్తుల కళాకారులను ప్రోత్సహించి వారికి ఆ వాణిజ్య సముదాయాల్లో తమ ఉత్పత్తులను ప్రదర్శించే విధంగా అవకాశం కల్పించాలని ఈ సందర్భంగా గుమ్మడిపూడి దశరథాచారి విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా విమానాశ్రయ గ్యాలరీలు, వీఐపీ లాంజ్, ఇతర ముఖ్యమైన స్థలాల్లో కలంకారి, కొయ్య బొమ్మలు, హస్తకళలను ప్రదర్శించి వాటి ప్రాముఖ్యతను భావితరాలకు తెలియజేసేలా మన భారత దేశ శిల్పకళను ప్రదర్శించాలని కోరారు. ఇందుకు కేంద్రమంత్రి రామమోహన్ నాయుడు సానుకూలంగా స్పందించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ దృష్టికి తీసుకెళ్లి చేతివృత్తులు, హస్తకళలు అభివృద్ధి చేసేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

పర్యావరణ సదస్సులో ఆమోదించిన

సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను సాధించాలి

విశాలాంధ్ర- సత్యవేడు: ఐక్యరాజ్యసమితి 2015లో నిర్వహించిన పర్యావరణ సదస్సులో ఆమోదించిన 17 సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను సాధించాల్సి ఉందని స్థానిక ఎంపీడీవో చంద్రశేఖర్ కోరారు.బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో సుస్థిర అభివృద్ధి ప్రణాళికలపై గ్రామ సర్పంచ్లకు,కార్యదర్శులకు సచివాలయ సిబ్బంది రెండు రోజుల శిక్షణ

కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రతి పంచాయతీలోనూ సుస్థిర అభివృద్ధి ప్రణాళికలను రూపొందిం చాలన్నారు.తద్వారా ప్రతి గ్రామంలోనూ సమగ్ర అభివృద్ధి సాధ్యపడుతుందన్నారు.ఆదిశగా స్థానిక ప్రజాప్రతినిధులు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఈవో అండ్ పిఆర్డి తరుణాక్ష రెడ్డి, మండల పరిషత్ తో ఇంజనీర్ ఇబ్రహీం ఖాన్,ఎంఈఓ రవి,ఎంపీహెచ్వో సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల అభ్యాసనా సామర్థ్యాల పెంపునకు కృషిచేయాలి

- జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర-చిత్తూరు: ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి వారి అభ్యసనా సామర్థ్యాలకు పెంపునకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం జిల్లా సచివాలయంలో గల పాత గ్రీవెన్స్ హాలు నందు వన్ స్కూల్ అట్ ఎ టైమ్ వారితో ఎంఓయూ జిల్లా విద్యాశాఖ తరఫున జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, సంస్థ సిఈఓ వాదిరాజ్ భట్, స్ట్రాటజీ అడ్వైజర్ కేదార్ శాస్త్రి తదితరులతో జరిగింది. ఈ సందర్భంగా జిలా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ పాఠశాలల్లోని విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి వారి అభ్యసనా సామర్థ్యాలకు పెంపులో భాగంగా ఎం ఓ యు చేయడం జరిగిందని, చిత్తూరు జిల్లాలో ఎంపిక కాబడ్డ 22 పాఠశాలల్లోనిఉపాధ్యాయులకు, విద్యార్థులకు విడివిడిగా శిక్షణా తరగతులను ఈ సంస్థ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఎంపిక చేసుకున్న పాఠశాలలో 6వ తరగతి నుంచి 9వ తరగతి ఉన్న విద్యార్థులను ఎంపిక చేసుకోవడం జరుగుతుందని తెలిపారు. సంస్థ చేపట్టబోయే కార్యక్రమాల వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లా కలెక్టర్‌కు వివరించారు. ఈ కార్యక్రమములో డిఈఓ వరలక్ష్మి, సమగ్ర శిక్ష ఏపిసి వెంకటరమణ రెడ్డి, వన్ స్కూల్ అట్ఎటైమ్ డైరెక్టర్ శృతి, జెటిడి ధనుంజయ్, ఎంఈఓ లు తదితరులు పాల్గొన్నారు.

రుయా ఆస్పత్రిలో పరిధి రోడ్లను మరమ్మత్తులు చేయాలి

- సిపిఐ జిల్లా కార్యదర్శి పి.మురళి డిమాండ్

విశాలాంధ్ర-తిరుపతి: ఎస్ వి ఆర్ ఆర్ హాస్పిటల్ నందు రోగులను తీసుకువెళ్లడానికి ఇబ్బందికరంగా ఉన్న హాస్పిటల్ పరిసర రోడ్లను మరమ్మత్తులు చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పి.మురళి డిమాండ్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాయలసీమ జిల్లాల నుండి ఎస్ వి ఆర్ ఆర్ హాస్పిటల్ కు ప్రతిరోజు 2 వేళ మందికి పైగా రోగులు తిరుపతికి వచ్చి పోతూ ఉంటారని వారికి కావలసిన సౌకర్యాలు అందించడంలో హాస్పిటల్స్ సిబ్బంది విఫలమవుతున్నారని అన్నారు. ప్రధానంగా హాస్పిటల్లో డాక్టర్ల కొరత, ఇబ్బంది కొరత ఉన్నప్పటికీ వాటిని రిక్రూట్మెంట్ చేయ డంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయని తెలియజేశారు. ప్రభుత్వ హాస్పిటల్ లో పేషంట్లను ఆపరేషన్ థియేటర్ వరకు, ఎక్సరే కి సంబంధించి, స్కానింగ్ సెంటర్ కు, రోగులను వార్డులకు తీసుకెళ్లడానికి కూడా రోడ్లు సరిలేనందువలన రోగులు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని హాస్పిటల్లో ఉన్న సిబ్బంది కొరతను, హాస్పిటల్ కు కావలసిన మౌలిక సదుపాయాలను, పారిశుద్ధ్యనికి సంబంధించి అన్నిటి పైన చర్యలు తీసుకోవాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పి. మురళీ డిమాండ్ చేశారు.

ఇద్దరు కానిస్టేబుళ్లపై సస్పెన్షన్ వేటు

విశాలాంధ్ర-తిరుపతి కర్పొరేషన్: విధి నిర్వహణలో అలసత్వం ప్రదర్శించి నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఇద్దరు కానిస్టేబుళ్లను ఎస్పీ సుబ్బరాయుడు సస్పెండ్ చేస్తూ బుధవారం ఆదేశాలు జారీ చేశారు. బాధ్యతారాహిత్యంగా విధులు నిర్వర్తిస్తూ, చట్టాన్ని దుర్వినియోగం చేసినట్లు విచారణలో ప్రాథమికంగా నిర్ధారణ కావడంతో కానిస్టేబుళ్లపై సస్పెండ్ వేటు వేశారు. నాయుడుపేట పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న జి.చంద్రయ్య ప్రజలతో దురుసుగా ప్రవర్తించడంతో పాటు జవాబు దారీతనం లోపించడంతో ఆయనను ఎస్పీ సస్పెండ్ చేశారు. అలాగే తిరుపతి సాయుధ దళంలో బి.రవి కుమార్ విధులు నిర్వహిస్తున్నారు. ఈయన అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు రావడంతో విచారణకు ఆదేశించారు. ప్రాథమిక విచారణలో ఆరోపణలు నిజమని తేలడంతో రవికుమార్‌ను సస్పెండ్ చేస్తూ ఎస్పీ ఆదేశాలు జారీ చేశారు. పోలీసులు చట్ట ప్రకారం చిత్తశుద్ధి, నిబద్ధతతో విధులు నిర్వహించాలని ఎస్పీ సూచించారు. అవినీతి అక్రమాలకు పాల్పడితే సహించేది లేదని, క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

వేద విద్యా వ్యాప్తికి టీటీడీ విశేష కృషి

- ప్రాచీన భారతీయ శాస్త్ర విజ్ఞానాన్ని నేటి యువతకు అందించాలి

: ప్రాచీన తాళపత్ర గ్రంథాలు సేకరించి డిజిటలైజ్ చేయాలి

- టీటీడీ ఈవో శ్యామలరావు

విశాలాంధ్ర-తిరుపతి కార్పొరేషన్: వేద విద్యా వ్యాప్తికి, వేద పరిరక్షణ కు టీటీడీ విశేష కృషి చేస్తోందని టీటీడీ ఈవో శ్యామలరావు అన్నారు. తిరుపతిలోని ఎస్వీ వేద విశ్వవిద్యాలయాన్ని బుధవారం ఆయన సందర్శించి విశ్వవిద్యాలయ కార్యాకలాపాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ఎస్వీ వేద విశ్వవిద్యాలయాన్ని టీటీడీ 2006లో ప్రారంభించిందన్నారు. అప్పటి నుండి వేద విద్యలో ఉన్నతస్థాయి పరిశోధనలు జరిగాయన్నారు. వేద పరిశోధనలో భాగంగా వేదాల్లో ఉన్న విజ్ఞానాన్ని బయటకు తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. త్రికోణమితి, వేదిక్ మ్యాథ్స్, ఖగోళశాస్త్రం వంటి అంశాలు వేదాల్లో ఉన్నవేనని తెలిపారు. సాధారణ ప్రజలందరికీ ఈ విషయాలు తెలియాల్సిన అవసరం ఉందన్నారు. ఐఐటీ సహకారంతో ప్రాచీన భారతీయ శాస్త్రాల్లో ఉన్న విజ్ఞానాన్ని నేటి యువతకు అందించాల్సిన అవసరం ఉందన్నారు. వేద విద్య వ్యాప్తికి ఆరు వేద పాఠశాలు ప్రారంభించడం జరిగిందన్నారు. వేద విశ్వవిద్యాలయం ద్వారా వేద పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు పర్యవేక్షిస్తున్నారని పేర్కొన్నారు. ప్రాచీన తాళ పత్ర గ్రంథాలను సేకరించి, పరిష్కరించి, డిజిటలైజేషన్ చేసేందుకు తగిన చర్యలు తీసుకుని తద్వారా వాటిని జాగ్రత్తగా భద్రపరచాలని సూచించారు. భవిష్యత్తులో కూడా వేదాల్లోని సైన్స్ ను ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చి హిందూ ధర్మ పరిరక్షణకు కృషి జరుగుతుందని తెలియజేశారు. అనంతరం ఆయన విద్యార్థుల తరగతి గదులు, హాస్టళ్లు, రికార్డింగ్ స్టూడియో, తాళపత్ర గ్రంథాలు పరిశీలించారు. అనంతరం వేద వాంగ్మయమునకు చెందిన శుక్ల యజుర్వేద వాజసణీయ ప్రాదిసాఖ్యము', 'సేవది' అనే పుస్తకాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్వీ వేద విశ్వ విద్యాలయం వీసీ రాణి సదాశివమూర్తి, టీటీడీ జేఈవో గౌతమి, రిజిస్ట్రార్ ఆచార్య డాక్టర్ రాధాగోవింద త్రిపాఠి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

శ్రీసిటి-ఇసుజు ప్లాంట్ నుండి 1,00,000వ 'మేడ్ ఇన్ ఇండియా' వాహనం విడుదల

- ముఖ్యమైన మైలురాయిని అధిగమించినఇసుజు మోటార్స్ ఇండియా

విశాలాంధ్ర- సత్యవేడు: శ్రీసిటీలోని ఇసుజు మోటార్స్ ఇండియా పరిశ్రమ (ఐఎంఐ)తమ ప్లాంట్ లో తయారైన 1,00,000వ (లక్షవ) 'మేడ్ ఇన్ ఇండియా' వాహనాన్ని విడుదల చేయడం ద్వారా మరో ముఖ్యమైన మైలురాయినిఅధిగమించింది.దీనిని పురస్కరించుకుని బుధవారం పరిశ్రమ ఆవరణలో నిర్వహించిన ప్రత్యేకకార్యక్రమానికి రాష్ట్ర పరిశ్రమలు వాణిజ్య శాఖ కార్యదర్శి డాక్టర్ ఎన్.యువరాజ్ ముఖ్య అతిథిగా విచ్చేయగా, శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి,టిహెచ్కె డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ మరియు శ్రీసిటీ జపనీస్ కంపెనీస్ గ్రూప్ ఎస్ఏ సిజి చైర్మన్‌సాడో గౌరవ అతిథిలుగా పాల్గొన్నారు.శ్రీసిటీ ప్లాంట్‌లో 1,00,000వ వాహనం విడుదల పట్ల సంతోషం వ్యక్తం చేసినఐఎంఐప్రెసిడెంట్ ఎండి రాజేష్ మిట్టల్, ఇదితమ సంస్థ నాణ్యత, నిబద్ధతకు నిదర్శనంగా వ్యాఖ్యానించారు.ఏపీ ప్రభుత్వం, శ్రీసిటీ ఎండీ అద్భుత సహకారానికి కృత్షతలు చెప్పిన ఆయన, నైపుణ్యం కలిగిన మానవ శక్తి, అధునాతన సాంకేతికత, అగ్రశ్రేణి పని ప్రక్రియల ద్వారా ఈ ఘనత సాధించామన్నారు. తమ సిబ్బందిని, ప్రత్యేకించి ఆంధ్రప్రదేశ్‌కు చెందిన డిప్లొమా హోల్డర్‌ల ప్రతిభను ఆయన ప్రశంసించారు.భవిష్యత్తులక్ష్యాల కోసం వారి కృషినికొనసాగించాలని కోరారు.ఇసుజు మోటార్స్ ఇండియా టీమ్ ను అభినందించినడాక్టర్ యువరాజ్, భారతదేశ తయారీ నైపుణ్యం, ప్రపంచ పోటీతత్వానికిసాక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని అభివర్ణించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి, రాష్ట్ర పరిశ్రమల శాఖా మంత్రి అభినందన సందేశాలను వినిపిస్తూ, ప్రపంచ స్థాయి పరిశ్రమలను ఆకర్షిస్తూ నూతన ఆవిష్కరణలు,ఉద్యోగ కల్పన, వృద్ధి సాధన దిశగా మంచి పర్యావరణ వ్యవస్థను నిర్మించడంలో ఆంధ్రప్రదేశ్ అంకిత భావాన్ని ఆయన హైలైట్ చేశారు. స్థానిక ప్రతిభను ప్రోత్సహిస్తున్న ఇసుజు యాజమాన్యాన్ని మరియువెనుకబడిన ప్రాంతంలోపారిశ్రామిక నగరాన్ని ఏర్పాటు చేసి భారీ ఉపాధి అవకాశాలను,మహిళా సాధికారతను ప్రోత్సహిస్తున్న డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి నాయకత్వాన్ని ప్రశంసించారు.ఈ కార్యక్రమం శ్రీసిటీ-ఇసుజు భాగస్వామ్యానికి మరియు ప్రపంచ స్థాయి పారిశ్రామిక హబ్‌గా శ్రీసిటీ పాత్రకు గర్వకారణంగాడాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌ను ఎంచుకున్న మొదటి ఆటోమొబైల్ తయారీదారు ఇసుజు, తనతో పాటు తన అనుబంధ పరిశ్రమలు మంచి వృద్ధి బాటలో నడిచేలా మార్గం సుగమం చేసిందన్నారు.

ఎంపిడిఓలు క్షేత్ర స్థాయి పరిశీలన చేయాలి

అభివృద్ధి పనులకు సంబంధించి క్షేత స్థాయి పర్యవేక్షణ తప్పనిసరి : జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర- చిత్తూరు: గ్రామాలలో అభివృద్ధి పను లను ఎంపీడీవో లు క్షేత్రస్థాయిలో పరిశీలించాలని,ఉపాధి హామీ పథకం కింద 15వ ఆర్థిక సంఘం నిధులతో చేపట్టే అభివృద్ధి పనులను త్వరితగతిన ప్రారంభించి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఎంపిడిఓ లను ఆదేశించారు. బుధవారం జిల్లా సచివాలయం లోని సమావేశపు మందిరం నందు జిల్లా కలెక్టర్ పారిశుద్ధ్యం, హౌసింగ్, ఎం జి ఎన్ ఆర్ ఈ జి ఎస్, త్రాగునీరు సంబంధిత అంశాల పై ఎం పి డి ఓ లు ఆర్ డబ్ల్యూ ఎస్, హౌసింగ్ ఈ ఈ లు, డి ఈ లు, ఏ ఈ లతో చిత్తూరు, పలమనేరు, కుప్పం, నగరి నియోజకవర్గాల వారీగా విడివిడిగా సంబంధిత అధికారులతో జెడ్ పి ఛైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులుతో కలసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వంచే విడుదల కాబడ్డ 15వ ఆర్థిక సంఘం నిధులను గ్రామాలలో త్రాగు నీటి సరఫరా, డ్రైనేజ్ ల నిర్మాణం ఇతర అభివృద్ధి కార్యక్రమాలకు వెచ్చించేందుకు ఎంపిడిఓ లు చొరవ చూపాలని రూ.5 లక్షల లోపు పనులను వెంటనే ప్రారంభించి పూర్తి చేయాలని, రూ.5 లక్షల పై బడిన పనులకు సంబంధించి మార్చి 31 లోపు గడువు ముగుస్తుందనే అంశాన్ని సంబంధిత ఎంఎల్ఏ లు, ఎం ఎల్ సిలు, ఎంపిపి, జెడ్పిటిసి లకు సమాచారాన్ని అందజేయలన్నారు. తాగు నీటి ట్యాంక్ లను నెల రోజులకు ఒకసారి ఖచ్చితంగా శుభ్రం చేయాలని, అందుకు సంబంధించిన రికార్డులను పకడ్బందీగా నిర్వహించాలన్నారు. ప్రతి మాసానికి మండలం లోని అన్ని ట్యాంకులను శుభ్రం చేసినట్లు ఎంపిడిఓ లు ధృవీకరించాల్సి ఉంటుందన్నారు. వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బంది తో జ్వరాలకు సంబంధించి కేసుల నమోదు సంబంధిత విషయాల పై ఎంపిడిఓ లు సమన్వయం చేసుకుని ఆయా గ్రామాలలో వెంటనే పారిశుద్ధ్య నిర్వహణ పనులను చేపట్టేలా పని చేయాలన్నారు.సచివాలయ సిబ్బంది సమయపాలన పాటిస్తున్నది లేనిది క్షేత్ర స్థాయిలో పర్యవేక్షించాలన్నారు. జెడ్పి ఛైర్మన్ మాట్లాడుతూ 15వ ఆర్థిక సంఘం నిధులను పారదర్శకంగా సకాలంలో గ్రామాల అభివృద్ధి పనులకు సద్వినియోగం చేసి పూర్తి చేయాలని తెలిపారు. ఈ సమావేశం లో జెడ్ పి సి ఈ ఓ రవి కుమార్ నాయుడు, హౌసింగ్, డ్వామా పి డిలు పద్మనాభం, రవి కుమార్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.